జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 310 | హైదరాబాద్, జనవరి 22 సోమవారం 2024 | 8 పేజీలు | వెల : 5.00

# అంతా రామమయం..

## దేగ కళ్ల మధ్య అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ఠకు సర్వం సిద్ధం..



అయోధ్య, ప్రజాపాలన ప్రతినిధి: అయోధ్య.. ఆ పేరు వింటేనే ఆధ్యాత్మిక పరవశం.. కోట్లాది భక్త హృదయాలు ఉప్పొంగేలా భవ్యమైన దివ్యమైన మందిరంలోకి రామచంద్ర ప్రభువు వేం చేస్తున్నారు.. ఆ దివ్యమంగళ రూపం కోసం పరితపిస్తున్న భక్తకోటి ఆర్తి తీరేలా బాలరాముడిగా రేపు తొలి దర్శనభాగ్యం కలిగించబోతున్నాడు. అయోధ్యలో నిర్మిస్తున్న రామమందిరం నర్వాంగనుందరంగా సిద్ధమైంది. మరికొన్ని గంటల్లో బాలరాముడు భక్తజనానికి దర్శనం ఇవ్వనున్నాడు.. రూ.1300 కోట్లతో మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా రూపుదిద్దుకుంటుంది..నేడు రాముడి విగ్రహానికి 125 కలశాలతో స్నానం చేయిస్తారు..ఇక రేపు మధ్యాహ్నం 12.29కి అభిజిత్ లగ్నంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా బాల రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరుగునుంది.. అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా డేగకళ్లతో పోలీసులు నిఘా పెట్టారు. వీవీఐపీల భద్రత కోసం 45 ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మరోవైపు NIA, యూపీ ATS సహా సైబర్ టీమ్స్ యాక్టివేట్ అయ్యాయి. జపాన్, అమెరికా టెక్నాలజీకి ధీటుగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కమాండ్ సెంటర్ ఏర్పాటును చేశారు. సెక్యూరిటీ కోసం గరుడ డ్రోన్‌ను రంగంలోకి దింపారు. భద్రతతో పాటు భక్తుల రద్దీని కంట్రోల్ చేయడానికి కూడా ఈ డ్రోన్‌ను ఉపయోగిస్తారు. అయోధ్య రామమందిరాన్ని, అయోధ్య నగరాన్ని పుష్పాలతో అలంకరించేందుకు దాదాపు ఎనిమిది వందల మంది పనివాళ్లు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. దాదాపు 1100 టన్నుల పూలను అలంకరణ కోసం ఉపయోగిస్తున్నారు.పూలపై జై శ్రీరామ్ అనే అక్షరాలు వచ్చేలా ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. అటు అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ సందర్భంగా యాగం నిర్వహిస్తున్న యాగశాలకు సమీపంలో భక్తులు నిరంతరాయ రామనామం జపిస్తున్నారు. 9 రోజుల పాటు ఈ అఖండ రామనామం జపం సాగనుంది.

**రామసేతును సందర్శించిన మోదీ..**

**ధనుష్కోడిలో గౌరవ వందన సమర్పణ..**

అయోధ్య ప్రాణ ప్రతిష్ఠకు సమయం ఆసన్నమవుతున్న నేపథ్యంలో మోదీ దక్షిణ భారతదేశ పుణ్యతీర్థాలను సందర్శిస్తున్నారు. ఆదివారం తన పర్యటనలో భాగంగా ధనుష్కోడిలోని అరిచల్ మునై పాయింట్?ను సందర్శించారు. అక్కడి స్థూపానికి పుష్పాలు సమర్పించి నమస్కరించారు. అలాగే రామ సేతును తీరంలో కూర్చొని ప్రాణాయామం చేశారు. అనంతరం కోదండ రాముడిని దర్శించుకున్నారు. శనివారం శ్రీరంగంలోని రంగనాథుణ్ణి దర్శించుకున్న మోదీ రామాయణం గొప్పతనాన్ని స్మరించుకున్నారు. తదనంతరం రామేశ్వరాన్ని సందర్శించారు. ఆలయంలోని అనేక పవిత్ర తీర్థాల్లో పుణ్యస్నానాలు ఆచరించారు. రామేశ్వరంలో సాగర స్నానం చేసి శ్రీరాముడు ప్రతిష్ఠించిన రామేశ్వర లింగానికి ప్రత్యేక పూజలు చేశారు.

అయోధ్య రామాలయాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో కఠిన ఉపవాస దీక్షను చేపట్టారు మోదీ. ప్రతి రోజు సాత్విక ఆహారంగా కేవలం కొబ్బరి నీళ్లను మాత్రమే సేవిస్తున్నారు.



# ముగ్గురు సలహాదారులు

## సీఎం అడ్వైజర్‌గా వేం నరేందర్‌రెడ్డి

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖలు షబ్బీర్ అలీకి
- ప్రొటోకాల్, పబ్లిక్ రిలేషన్స్ సలహాదారుగా వేణుగోపాల్
- ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా మల్లు రవి నియామకం
- నలుగురికీ క్యాబినెట్ హోదా
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఇప్పటికే మరిన్ని కీలక పదవుల కసరత్తు కొలిక్కి..
- సీఎం రేవంత్ టూర్ ముగిశాక స్పష్టత


మల్లు రవి

**హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ముగ్గురు సలహాదారులను నియమించింది. సీఎం అడ్వైజర్‌గా మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులుగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ, కాంగ్రెస్ లీడర్ హర్కర వేణుగోపాల్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యే మల్లు రవి నియమితులయ్యారు. ఈ నలుగురికీ ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వ్యవహారాల

02



# నా విజన్‌కు దగ్గరగా ఉంది

**హైదరాబాద్:** లండన్‌లోని థేమ్స్ నదిపై నిర్మాణాలు, ఆ పరీవాహకంలో వాణిజ్య కార్యకలాపాలను అధికారుల బృందంతో కలిసి అధ్యయనం చేసినట్లు సీఎం రేవంత్ తెలిపారు. 'లండన్ చారిత్రక వైభవం 1894లో నిర్మించిన టవర్ బ్రిడ్జిని సందర్శించాం. థేమ్స్ నదిపై నిర్మించిన ఈ బ్రిడ్జి.. ఆ పరీవాహకం అక్కడ పర్యాటక, వాణిజ్య ప్రాంతంగా వర్ధిల్లుతోంది. హైదరాబాద్‌లోని మూసీ సుందరీకరణ పథకం విషయంలో నా విజన్‌కు ఇది దగ్గరగా ఉంది. మూసీ ప్రక్షాళనకు థేమ్స్ ప్లాన్ అమలుచేస్తాం' అంటూ రేవంత్ ట్వీట్ చేశారు.

# మల్కాజ్‌గిరి లోక్ సభ సీటు గెలవాల్సిందే..



హైదరాబాద్ : గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఇంకో ఏడెనిమిది స్థానాలు అదనంగా గెలిచి ఉంటే తెలంగాణలో హంగ్ అసెంబ్లీ వచ్చేదని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన

(మిగతా 2లో..)

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00% వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## శ్రీనిధి స్కూల్ ఆధ్వర్యంలో స్టేట్ లెవెల్ కరాటే పోటీలు



మధిర జనవరి 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఇండోర్ స్టేడియం లో ఈ రోజు రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు శ్రీనిధి స్కూల్ మరియు ఖమ్మం కు చెందిన వీరన్న అకాడమీ సంయుక్తంగా నిర్వహించడం జరిగినది, ఈ కరాటే పోటీలను శ్రీనిధి స్కూల్ కరస్పాండెంట్ బి అంజన బాబు ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్కూల్ స్థాయి నుంచే ఆత్మ రక్షణ కోసం ఇలాంటి విద్యలను అన్ని పాఠశాలల్లో ప్రవేశ పెట్టాలని, మా స్కూల్ స్థాపించిన నాటి నుంచి ఈ విద్యను ప్రోత్సహిస్తున్నామని, ముఖ్యంగా విద్యార్థినిలకు బాగా ఉపయోగపడుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చందు, కరాటే మాస్టర్ వీరన్న, వరంగల్ నుండి వి చంద్రశేఖర్, టోర్నమెంట్ అఫీషియల్ రెఫరీ అండ్ జడ్జి గా గఫూర్, సెక్రెటరీ జనరల్ డబ్ల్యూ ఎఫ్ ఎస్ కే యు టి ఎస్ వివిధ జిల్లాల నుండి విద్యార్థిని విద్యార్థులుపాల్గొన్నారు,

## తమ ఆనందాన్ని వెతుక్కుంటూ జీవించే తల్లిదండ్రులను ఎన్నటికీ మరువవద్దు

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, జనవరి 21, ( ప్రజాపాలన ): మన ఉజ్వల భవిష్యత్తుతో మన ఆనందంలో తమ ఆనందాన్ని వెతుక్కుంటూ జీవించే తల్లిదండ్రులను ఎన్నటికీ మరువవద్దని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నెక్లెస్ రోడ్డులో ఎల్డర్లీ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో సుమారు 50 నుంచి 70 కుటుంబాలలోని పిల్లలు, పెద్దలు అంతా కలిసి సరదాగా గడిపేందుకు నెక్లెస్ రోడ్డు నుంచి గండిపేట్ వరకు నిర్వహించిన "సెకండ్ ఇన్నింగ్స్ ఫ్యామిలీ ర్యాలీ"ని ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం రాత్రి పగలు తేడా లేకుండా అహర్నిషలు పనిచేసి, మన తల్లిదండ్రులే మనకు రోల్ మోడల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డర్లి కేర్ సెంటర్ నిర్వాహకులు మాధురి, గణేష్ ఆకెళ్ళ, పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీసీసీ చీఫ్ గా బాధ్యతలు స్వీకరించిన వైఎస్ షర్మిల

విజయవాడ: ఎపి పిసిసి చీఫ్ గా నియమితులైన వైఎస్ షర్మిల ఆదివారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు.. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్రరత్న భవన్ లో జరిగిన ఒక కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత గిడుగు రుద్రరాజు ఆమెకు పిసిసి పగ్గాలు అప్పగించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు కె వి పి రామచంద్రరావు,



రఘువీరారెడ్డి, సుంకర పద్మశ్రీ, ఎమ్మెల్యే ఆర్కే తదితరులు పాల్గొన్నారు.

**అందర్నీ కలుపుకుని కాంగ్రెస్ కు గెలుపు అందిస్తా: షర్మిల**

ప్రమాణ స్వీకార అనంతరం షర్మిల మాట్లాడుతూ, తన తండ్రి అధిష్టించన పీఠంపై తాను కూర్చోవడం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు.. కాంగ్రెస్ కు తిరుగులేని నేతగా ఉన్న వైఎస్ బిడ్డగా తాను కూడా కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తానని చెప్పారు.. ఎపిలో చెల్లాచెదురైన కాంగ్రెస్ నేతలను, కాంగ్రెస్ నేతలను ఏకంగా చేయడం తన ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.. ఎన్నికలు సమయం తక్కువుగా ఉండటంతో అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపు ఇచ్చారు.. తాను పదవీ బాధ్యతలు స్వీకరించకుండా తన కాన్వాయ్ అడ్డుకున్న వైసిపి ప్రభుత్వానికి అప్పడే భయం మొదలైందన్నారు.. ముందు ముందు అసలు సినిమాను అధికార పార్టీకి చూపిస్తామన్నారు.

**ఎపి రాజకీయాలలోకి రాహుల్ వదిలిన బాణం షర్మిల**

ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సుశిక్షత సైనికురాలిలా పని చేయడానికి షర్మిల వచ్చారని పేర్కొన్నారు. రాజన్న బిడ్డ రావాలని, ఆమె నేతృత్వంలో పని చేయాలని కోరుకున్నామని, అనుకున్నట్లుగానే వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిందని అన్నారు. ఇక, ఈసారి చట్ట సభల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యం ఉంటుందని చెప్పారు.. ఎపిలో కాంగ్రెస్ మెజార్టీ సీట్లు సాధించే దిశగా . ఇప్పటికే, కేవీపీ రామచంద్రరావుపై పార్టీ హైకమాండ్ గురుతర బాధ్యత పెట్టింది అనే విషయాన్ని గుర్తు చేశారు.

# ముగ్గురు సలహాదారులు

**మొదటిపేజీ తరువాయి**

సలహాదారుగా షబ్బీర్ అలీ వ్యవహరించనున్నారు. ప్రొటోకాల్, పబ్లిక్ రిలేషన్స్ సలహాదారుగా వేణుగోపాల్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

**సీనియర్లకే పెద్దపీట**

సలహాదారుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీనియర్లకే పెద్దపీట వేసింది. రేవంత్ కాంగ్రెస్ లో చేరినప్పటినుంచి ఆయనే వెంటే ఉంటూ నరేందర్ కీలకంగా వ్యవహరించారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి నిర్వహించే కార్యక్రమాలు అన్నింటినీ వెనుక నుంచి పర్యవేక్షించే వారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వేం నరేందర్ రెడ్డి టికెట్ కోసం తీవ్రంగా శ్రమించి నిరాశ చెందారు. అప్పటి నుంచి కాస్త నిరుత్సాహంలో ఉన్న ఆయనకు హైకమాండ్ భరోసా ఇస్తూ వచ్చింది. మరోవైపు కామారెడ్డిలో తీవ్ర పోటీ ఉండటంతో నిజామాబాద్ అర్బన్ నుంచి





పోటీ చేసి ఓడిపోయిన షబ్బీర్ అలీకి కూడా పార్టీ ప్రాధాన్యత ఇచ్చింది. వీరిద్దరితో పాటు హర్కర వేణుగోపాల్ కూడా సంతృప్తి చెందేలా తాజాగా ప్రభుత్వంలో కీలక బాధ్యతలు అప్పగించింది.

**కీలక పదవులపై కసరత్తు కొలిక్కి**

నామినేటెడ్ పోస్టుల భర్తీపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు దాదాపు పూర్తిచేసింది. దీనిలో భాగంగానే ఇటీవల మహేశ్‌కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌లకు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా చాన్స్‌ఇచ్చింది. తాజాగా ప్రభుత్వ సలహాదారుల నియామకం ద్వారా నలుగురు కీలక నేతలకు అవకాశం కల్పించినట్లయింది. ఆర్టీసీ చైర్మన్ సహా మరిన్ని కీలక పదవులకు ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి లండన్ టూర్ ముగించుకుని హైదరాబాద్ వచ్చాక వాటిపై స్పష్టత రానుంది.

## మల్కాజ్‌గిరి లోక్ సభ సీటు గెలవాల్సిందే..

**(మొదటి పేజీ తరువాయి)**

మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ 200 యూనిట్ల లోపు విద్యుత్ బిల్లులు జనవరి నుంచి కట్టొద్దని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత నవంబర్‌లోనే ప్రకటించారని అంటూ ప్రస్తుతం తాను వారి మాటలనే గుర్తు చేశానని తెలిపారు.

తాను కరెంట్ బిల్లులు కట్టొద్దంటే డిప్యూటీ సీఎం భట్టి తనది విధ్వంసకర మనస్తత్వం అని అంటున్నారని మండిపడ్డారు. నిజాలు మాట్లాడితే విధ్వంసకర మనస్తత్వమా? అని ప్రశ్నించారు. కరెంటు బిల్లులు కాంగ్రెస్ నేత సోనియా గాంధీకే పంపుదామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఇప్పటినుంచే ఒత్తిడి తేవాలని కార్యకర్తలకు తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ కన్నా కేవలం నాలుగు లక్షల ఓట్లు ఎక్కువ సాధించిందని, తక్కువ ఓట్ల తేడా తో 14 సీట్లు కోల్పోయామని వివరించారు. పోయిన సారి మల్కాజ్ గిరి లోక్ సభ స్థానాన్ని అతి తక్కువ ఓట్లతో కోల్పోయామని , ఈసారి మాత్రం భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. మల్కాజ్‌గిరి గెలుపు ద్వారా కాంగ్రెస్, బిజెపిలకు బుద్ధి చెబుదామని అన్నారు. నిరుద్యోగ భృతి పై భట్టి ఇప్పటికే అసెంబ్లీ సాక్షిగా మాట తప్పారని గుర్తు చేశారు.

నిరుద్యోగ భృతి పై కాంగ్రెస్ తప్పించుకున్నట్టే పాలమూరు రంగారెడ్డి కి జాతీయ హోదా పై మాట మార్చిందన్నారు కెటిఆర్. కాంగ్రెస్ హామీల నుంచి తప్పించుకుంటున్న తీరును ప్రజా కోర్టు లోనే సాధికారికంగా ఎండగట్టాలని పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు సమాచార హక్కు చట్టాన్ని కూడా కార్యకర్తలు సమర్ధంగా వాడుకోవాలని సూచించారు. మనం పాలన మీదే దృష్టి పెట్టి యూ ట్యూబ్ ఛానల్ల లో వచ్చిన అడ్డగోలు దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టలేకపోయామని కెటిఆర్ ఒప్పుకున్నారు.. ప్రగతి భవన్‌లో విలాస వంతమైన సౌకర్యాలూ అంటూ దుష్ప్రచారం చేశారన్నారు.. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి భట్టి అందులోనే ఉంటున్నారని ఎద్దేవా చేశారు. నిజంగా ప్రగతి భవన్ లో విలాసాలే ఉంటే భట్టి ఈ పాటికే బిఆర్ఎస్ ను ఎండగట్టేవారని చెప్పారు.

**కమిటీలు వేయకపోవడంతోనే నష్ట పోయాం**

గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీ లు కూడా పూర్తిగా వేయక పోవడం వల్ల నష్టం జరిగిందన్న కెటిఆర్ ఇక ముందు ఆలా జరగదన్నారు. మూడు నెలలకోసారి అన్ని కమిటీల సమావేశం నిర్వహించుకుందామన్నారు. కారు కేవలం సర్వీసింగ్‌కు వెళ్లి మళ్లీ రెట్టింపు వేగంతో పరుగెత్తుతుందని అన్నారు. పీఎం మోదీకి, సీఎం రేవంత్‌రెడ్డికి భయపడే పార్టీ బీఆర్ఎస్ కాదని తెలిపారు. కాంగ్రెస్ బీజేపీ కలిసి తెలంగాణ గొంతుక బీఆర్ఎస్‌ను ఖతం చేయాలని చూస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు.. మైనారిటీల్లో ఉన్న అపోహలను తొలగించాలని కేటీఆర్ అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు హరీష్ రావు, మల్లా రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్ లు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మధుసూధనాచారి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## రాజుపాలెంలో పడకేసిన పారిశుధ్యం... పట్టించుకోని పాలన యంత్రాంగం...!

**పదుల సంఖ్యలో డెంగ్యూ కేసులు**

రాజుపాలెం, ప్రజాపాలన ప్రతినిధి : అధికార యంత్రాంగం మొత్తం మండల కేంద్రమైన రాజుపాలెం నుండి పరిపాలన కొనసాగిస్తుంది. ఒకప్పుడు పదుల సంఖ్యలో విష జ్వరాలు ఎక్కువగా ఉండి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిక్కిరిసిపోతుంటాయి. కానీ ఇప్పుడు మురుగు నీరు నిలబడిన... చెత్తాచెదారం నిల్వ ఉండి దోమల విజృంభిస్తున్న మాకేంటి లేని అధికార యంత్రాంగం మిన్నకుండిపోవడంతో వర్షాకాలం... చలికాలం... వేసవికాలం... అనే తేడా లేకుండా ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఇదంతా ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ఉండే తండాలలో అనుకుంటే పప్పులో కాలేసినట్లే మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో. వివరాలు ఇలా ఉన్నాయి. రాజుపాలెం గ్రామంలో రోజురోజుకు అనారోగ్యానికి గురవుతున్న వారి సంఖ్య పెరుగుతూ ఉంది. సంక్రాంతి పండుగకు ముందు వరకు వారానికి 10 మంది వరకు విష, డెంగ్యూ జ్వరాలతో బాధపడుతుంటే పండుగ తర్వాత ఐదు నుండి ఏడుగురు ఈ రోగాలతో బాధపడుతున్నారు. మరీ ముఖ్యంగా రాజుపాలెం లోని పులిచింతల పునరావస కేంద్రంలో రోజురోజుకు విష, డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతూ ఉంది. ఇదే విషయం రాజుపాలెం వైద్య ఆరోగ్యశాఖ అధికారుల వద్ద ఉన్నప్పటికీ వారు మౌనంగా ఉండవలసినటువంటి దుస్థితి.

**సత్తెనపల్లికి పరుగో పరుగు..**

ఇటీవల కాలంలో రాజుపాలెం గ్రామంలోని పులిచింతల కేంద్రంలో చాలామంది జ్వర పీడితులు ఉన్నారు. వారిలో సచివాలయ, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరుల పిల్లలు జ్వరాల బారిన పడ్డారు. రాజుపాలెంలో రెండు, మూడు రోజులు చికిత్స పొంది అనంతరం సత్తెనపల్లి వైద్యశాలకు తరలించిగా డెంగ్యూగా నిర్ధారణ అయింది. ఇదే విషయం రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తెలియ చేసినప్పటికీ వారు పట్టిపట్టినట్లు వ్యవహరించినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇక పంచాయతీ శాఖ అధికారులు మాకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. పంచాయతీ పరిధిలో దోమల మందు చల్లించడం, బ్లీచింగ్ చేయించడం వంటి పనులకు ఎప్పుడో మంగళం పలికారు. పులిచింతల పునరావాస కేంద్రంలో రోజురోజుకు రోగుల సంఖ్య పెరిగిపోవడంతో సమస్య ఏంటని క్షుణ్ణంగా పరిశీలిస్తే ఎక్కువమంది త్రాగే నీరు కలుషితమైనట్లు తేలినట్లు సమాచారం ఈ క్రమంలోనే ఐదేళ్ల చిన్నారి అనారోగ్యానికి గురి కావడంతో సత్తెనపల్లి ప్రైవేటు వైద్యశాలను తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో గుంటూరు వైద్యశాలకు తరలించారు. ఇలాంటి సంఘటనలు చాలా వరకు ఉన్నాయని పులిచింతల నిర్వాసితులు చెప్తున్నారు. అయినప్పటికీ అధికార యంత్రాంగంలో చలనం లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది .

## శ్రీరామ మహా శోభా యాత్రలో పాల్గొన్న మొల్ల సాహితీ పీఠం!!



బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి :అయోధ్యలో రేపు జరగనున్న శ్రీ రామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా, కడప నగరంలో ఆదివారం శ్రీరామ మహా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాకవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ గానుగపెంట హనుమంతరావు, సభ్యులు పాల్గొని తమ సంఘీభావం తెలియజేశారు. గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ, అయోధ్య లో రామ మందిరం పునర్నిర్మాణం భారత జాతికి ఎంతో గర్వకారణమై, ప్రతి హిందువు తలెత్తుకునేలా చేసిందన్నారు. చరిత్రలో ఇది ఒక అపూర్వ ఘట్టమని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క భారతీయుడు తన వంతు చేయూతనందించాలన్నారు. రామ మహా శోభాయాత్ర కడపలో నిర్వహించడం న భూతో న భవిష్యతి అని హనుమంతరావు ప్రశంసించారు. రామ మందిర నిర్మాణం ద్వారా దేశంలో హిందుత్వం ఉప్పొంగి ఆధ్యాత్మికత వెల్లి విరిసిందన్నారు.

## ముగిసిన మండల స్థాయి "ఆడుదాం ఆంధ్రా" ఆటల పోటీలు

నూజివీడు జనవరి 21, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండల పరిధిలో జరిగిన "ఆడుదాం ఆంధ్రా" ఆటల పోటీల్లో భాగంగా మహిళా విభాగంలో షటిల్ విన్నర్స్ గా పాతపేట-1 సచివాలయం టీంగా సాయిలక్ష్మి, గీత అద్భుత ఆటతీరుతో విన్నర్స్ గా గెలుపొందగా, పురుషుల షటిల్ విభాగంలో సమతానగర్ విజయం సాధించినది. ఖోఖో పురుషుల విభాగంలో సిద్ధార్థ నగర్, మహిళా విభాగంలో యనమదల విజయం సాధించారు. వాలీబాల్ పురుషుల విభాగంలో యనమదల విజయం సాధించగా, కబడ్డి పురుషుల విభాగంలో పాతపేట-1 విజయం సాధించినది. క్రికెట్ పురుషుల విభాగంలో బాపూనగర్ విజయం సాధించినది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయకుమార్, మున్సిపల్ కమీషనర్ సయ్యద్ అబ్దుల్ రహీద్, ఎస్ఐ లు వెంకటేష్, రాధా కృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయిలుస్వప్న, లక్ష్మి, ఆరతి, సరళ, రాణి, రాజేంద్రప్రసాద్, రవీంద్ర,, పుల్లారావు, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## అఖండ విజయం సాధించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కు అభినందనలు



కుత్బుల్లాపూర్, జనవరి 21, ( ప్రజాపాలన ) : ఇటీవల జరిగిన ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ ఆర్ అభినందించారు. ఆదివారం తెలంగాణ భవన్ లో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంటరీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయనతో పాటు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా సేవలందిస్తూ కుత్బుల్లాపూర్ ప్రజల మన్ననలను పొందిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ మార్గదర్శకత్వం, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహాయ సహకారాలు, కుత్బుల్లాపూర్ ప్రజల ఆశీస్సుల వల్లే ఇంతటి అఖండ విజయాన్ని సాధించానన్నారు. ఇది నా ఒక్కడి విజయం మాత్రమే కాదని, కుత్బుల్లాపూర్ ప్రజల విజయమన్నారు. మాజీ మంత్రిహరీష్ రావు అధ్యక్షతన జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ , నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 22, జనవరి 2024

## పార్టీ నిర్మాణం లెనిన్ విప్లవ సిద్ధాంతం

ఒక విప్లవకర పార్టీకి ఉండాల్సిన మార్క్సిస్టు సిద్ధాంతం, ఆచరణను ముందుకు తీసుకుపోవటంలో లెనిన్ చేసిన కృషి చాలా ప్రాముఖ్యత కలిగివున్నది. రష్యా విప్లవ కాలంలో లెనిన్ తన సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడానికి చాలా కష్టపడ్డాడు. కేంద్రీకృత ప్రజాస్వామ్యం పునాదులపై కమ్యూనిస్టు పార్టీని నిర్మించటంలో లెనిన్‌ది ప్రత్యేక స్థానం. లెనిన్ దృష్టిలో పార్టీ నిర్మాణం విప్లవ సిద్ధాంతంలో అంతర్భాగం. 'ఏమి చేయాలి?' అనే చిన్న పుస్తకంలో "విప్లవ సిద్ధాంతం లేకుండా విప్లవం ఉండదు" అని నొక్కిచెప్పాడు. 1902లో ప్రచురితమైన ఈ పుస్తకంలో సరైన పార్టీ మాత్రమే విప్లవ సిద్ధాంతాన్ని విప్లవోద్యమంగా మలచగలదని విశదీకరించి చెప్పాడు. లెనిన్ ప్రకారం "అధికారం కోసం జరిగే పోరాటంలో కార్మిక వర్గానికి పార్టీ తప్ప మరొక ఆయుధం లేదు. "విప్లవ పార్టీకి అనుగుణమైన పార్టీ నిర్మాణం రూపొందించి, సుస్థిర పరచటానికి 1900–1906 మధ్య కాలంలో లెనిన్ రష్యన్ సోషల్ డెమొక్రటిక్ లేబర్ పార్టీలో అంతర్గత పోరాటం సాగించాడు. ఆ కాలంలో, జర్మనీ సోషల్ డెమొక్రటిక్ పార్టీ కార్మికవర్గ పార్టీగా అభివృద్ధి అయి, యూరోపు లోని కార్మిక వర్గ పార్టీలకు ఒక నమూనాగా వుండింది. తరువాతి కాలంలో రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ పార్టీ బోల్షివిక్, మెన్షివిక్ పార్టీలుగా చీలిపోయింది. ఈ చీలికకు దారితీసిన ముఖ్య కారణాలలో ఒకటి పార్టీ వ్యవస్థ ఎలా వుండాలి అనేది సభ్యత్వానికి సంబంధించినది. చివరికి, లెనిన్ ఆలోచనా దృక్పథం బోల్షివిక్ పార్టీ నిర్మాణంలో కనపడుతుంది. రష్యా కార్మికవర్గ ఉద్యమంలోని ఆర్థికవాదులపై లెనిన్ తన మొదటి పోరాటాన్ని ఎక్కుపెట్టాడు. పార్టీ నిర్వహణకు ఆర్థిక పోరాటం, ట్రేడ్ యూనియన్ ఉద్యమం సరిపోతుందనేది ఆర్థికవాదుల వాదన. సద్యోజ నితంగా (స్పాంటేనియస్) ఉద్భవించే కార్మిక పోరాటాలపై ఆర్థికవాదం ఆధారపడటాన్ని వ్యతిరేకిస్తూ లెనిన్ పోరాడాడు. దోపిడీ, పని పరిస్థితులకు ప్రాథమిక ప్రతిచర్యగా ఆర్థిక పోరాటాలు (ట్రేడ్ యూనియన్ పోరాటాలు) జరుగుతాయి. ఇటువంటి సద్యోజనిత పోరాటాలు ట్రేడ్ యూనియన్ చైతన్యాన్ని మాత్రమే అభివృద్ధి చేస్తాయి. "ప్రపంచంలోని అన్ని దేశాల చరిత్రను పరికిస్తే కనపడేది కార్మిక వర్గం కేవలం తన సొంత కృషి ద్వారా అభివృద్ధి చేయగలిగింది ట్రేడ్ యూనియన్ చైతన్యాన్ని మాత్రమే" అని లెనిన్ రాశాడు. "పిండ దశలో" వుండే చైతన్యం ఇది. లెనిన్ ఇంకా ఈ విధంగా చెప్పాడు%ాా% "విప్లవకారులతో నిండిన శక్తియుతమైన సంస్థ పోరాటాలకు నాయకత్వం వహించకపోతే సద్యోజనితంగా ఉద్భవించే కార్మికవర్గ పోరాటాలు అసలైన "వర్గపోరాటాలు"గా మారవు. చైతన్యానికి సంబంధించిన అంశంపై వాదిస్తూ లెనిన్, సోషలిస్టు చైతన్యం లేక వర్గచైతన్యం అనేది "బయట నుంచి" చొప్పించబడుతుందనే మరొక ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించారు. కమ్యూనిస్టు ప్రణాళికలో చెప్పిన "ప్రతి వర్గ పోరాటం ఒక రాజకీయ పోరాటమే" అన్నదానిని లెనిన్ నొక్కి చెప్పాడు. మార్క్సిజం పునాదిగా వున్న పార్టీయే కార్మిక శ్రేణులలో వర్గచైతన్యం కలిగించగలిగిన "బయట నుండే" సంస్థ. లెనిన్ ఆలోచనలో, సోషల్ డెమొక్రటిక్ పార్టీ కార్మికవర్గ పార్టీ కనుక కార్మికుల చైతన్య స్థాయి, నిబద్ధతకు సంబంధం లేకుండా అందరినీ చేర్చుకునే పార్టీగా వుండకూడదు. కార్మికవర్గంలో ముందుండి నడిపే పార్టీ దళాన్ని 'అగ్రగామి' దళంగా లెనిన్ పేర్కొన్నాడు. ఎక్కువ చైతన్య స్థాయి, మిలిటెంట్ కార్మికులను పార్టీ సభ్యులుగా చేర్చుకోవాలని ఇది సూచిస్తున్నది. వీరు కార్మికులలోనూ, ప్రజల్లోనూ పార్టీ సంఘాల ద్వారా పని చేయాలి. వృత్తి విప్లవకారుల సంఘంగా పార్టీ ఉండాలి అని లెనిన్ అన్నాడు. "విప్లవ కార్యక్రమాలు వృత్తిగా స్వీకరించిన ఉత్తమోత్తములతో కూడిన విప్లవకారుల సంస్థగా పార్టీ ఉంటుంది." అగ్రగామి నాయకత్వం వృత్తి విప్లవకారులతో కూడి ఉండాలనే లెనిన్ డిమాండ్ పరిస్థితుల అవసరాన్ని బట్టి నిర్దేశించినది. 1905లో విప్లవం సంభవించిన వెంటనే వేలాదిమంది చైతన్యవంతులైన మిలిటెంట్ కార్మికులను పార్టీలో చేర్చుకోవటానికి అంతులేని అవకాశాలు కనిపించాయి. విప్లవ పోరాటం సోషల్ డెమొక్రటిక్ చైతన్యంతో కూడిన కార్మికులను అనేకమందిని తయారుచేసిందని లెనిన్ గమనించాడు. ఆనాటి నుండి అభివృద్ధి చెందుతూ వస్తున్న బోల్షివిక్ పార్టీ వివిధ స్థాయిలలో దృఢమైన వృత్తి విప్లవకారులను కలిగివుంది. వీరితో పాటు పూర్తికాలం కార్యకర్తలు గాని శ్రామిక రంగానికి చెందిన సభ్యుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. కార్మిక వర్గంలో ముందుండి నడిచే దళంతో కూడినదే పార్టీ అని అగ్రగామి అనే భావనకున్న అర్థం. "అత్యంత అభివృద్ధికర సిద్ధాంతం కలిగివున్న పార్టీ మాత్రమే పోరాడే అగ్రగామి పాత్రను నెరవేర్చగలదు" అని లెనిన్ స్పష్టం చేశాడు. కమ్యూనిస్టుల పాత్రను 'కమ్యూనిస్ట్ మేనిఫెస్టో' ఈ విధంగా నిర్వచించింది. "కార్య రంగంలో కమ్యూనిస్టులు అన్ని దేశాల కార్మిక పార్టీలలో ఇతరులందరి కంటే చైతన్యవంతులుగాను, దృఢ సంకల్పులుగాను పనిచేస్తారు. ఇతరుల్ని కార్యరంగంలోకి తీసుకొచ్చేవారుగా వుంటారు. సిద్ధాంత రంగంలో కూడా వారే ఇతర శ్రామికులకంటే చక్కగా ఆలోచించేవారు. ఏ మార్గంలో కార్మికోద్యమం పురోగమించాలో, విజయ సాధనకేమేమి అవసరమో, ఆ విజయాలవల్ల తుదకు ఎలాంటి సాధారణ ఫలితాలు కలుగుతాయో వారే స్పష్టంగా తెలుసుకోగలిగి వుంటారు. మార్క్స్, ఏంగెల్స్ చారిత్రక 'కమ్యూనిస్టు ప్రణాళిక'లోని వ్యాఖ్యానం నుంచి లెనిన్ 'పార్టీ అగ్రగామి' అనే భావనను తెచ్చాడు. అగ్రగామి అనేది గతితర్కం నుంచి వచ్చిన భావన. రాటుదేలిన కార్మికవర్గ రాజకీయ చైతన్యంగల కార్మికులతో కూడిన పార్టీగా ఉంటుంది. ఈ అగ్రగామి పార్టీ కార్మికవర్గం కోసం పోరాడటం, మద్దతు తెలపటం వరకే కాక, సమాజంలో అణగదొక్కబడిన అన్ని తరగతుల ప్రజల కోసం పోరాడుతుంది. ఇటువంటి అగ్రగామి పార్టీ మాత్రమే వివిధ భాగాలుగా, అనేక పొరలుగా చీల్చబడిన కార్మికవర్గాన్ని ఐక్యం చేసి, కార్మికవర్గ చైతన్యాన్ని కలిగించగలదు. ఇది మాత్రమే కాదు, విప్లవోద్యమంలో మద్దతు ఇచ్చే ఇతర వర్గాలను, తరగతులను సమీకరించి, పోరాటంలో అభివృద్ధి చెందిన తరగతులను తనలోకి ఇముడ్చుకోవటంలో అగ్రగామి పార్టీ అవసరం వుంది. అగ్రగామి పార్టీ అనేది కేంద్రీకృత పార్టీగా వుండాలి. పార్టీ పైస్థాయి నుంచి కింది దాకా ఒకే పద్ధతిలో కేంద్రీకృత మార్గంలో వ్యవహరించాలి. జార్ నిరంకుశ ప్రభుత్వం కింద వున్న పరిస్థితులను ఎదుర్కోవటానికి రహస్యంగా పనిచేసే ఉద్దేశ్యంతో మాత్రమే కేంద్రీకృత పార్టీ ఉండాలని లెనిన్ అనుకోలేదు. ఒక కేంద్రీకృత పార్టీ నాయకత్వం కింద రాజకీయంగా ఏకీకృత పార్టీని అందించటమే కేంద్రీకృత పార్టీ ఉద్దేశం.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# కారం-వికారం

1950 దశకంలో హిందీలో 'ఆవారా' సినిమా పెద్ద సంచలనం కలిగించింది. ఇప్పటి తరాలవారు సైతం ఆ సినిమాను చూస్తే మెచ్చుకుంటారు. ఆ సినిమాలో ఇతివృత్తం ఏమిటి? ఒక ముద్దాయిని దొంగతనం చేశాడంటూ నిర్ధారించి శిక్ష విధించిన జడ్జిగారు "దొంగ కొడుకు దొంగ కాక ఇంకేమౌతాడు?" అని వ్యాఖ్యానిస్తాడు. సదరు దొంగ జైలు నుంచి తప్పించుకుని ఆ జడ్జిగారి కొడుకుని ఎత్తుకుపోయి తన వద్దే ఉంచుకుని దొంగగా తయారు చేస్తాడు. చనిపోతూ తాను చేసిన తప్పును ఆ అబ్బాయి దగ్గర చెప్పుకుంటాడు. పరిస్థితుల ప్రభావం వలన మనుషుల వ్యక్తిత్వాలు, సామర్థ్యాలు రూపొందుతాయి తప్ప పుట్టుకను బట్టే మనిషి గొప్పవాడో, మంచివాడో లేక చెడ్డవాడో అయిపోడు–అన్నది 'ఆవారా' సినిమా సందేశం. ఒక శాస్త్రీయమైన భావనను శక్తివంతంగా చెప్పిన సినిమా గనుకనే ఆవారా సినిమాను ఇంకా ఆదరిస్తున్నారు. కొద్ది కాలం క్రితం "అల వైకుంఠపురంలో" సినిమా వచ్చింది. ఆ సినిమాలో ఒక గుమస్తా భార్య, అతడి యజమాని భార్య ఒకే ఆస్పత్రిలో, ఒకే సమయంలో ప్రసవిస్తారు. ఆ గుమాస్తా తన బిడ్డను యజమాని బిడ్డను మార్చేస్తాడు. పెరిగి పెద్దవాళ్ళైన తర్వాత ఆ యజమానికి పుట్టిన బిడ్డ గుమాస్తా కొడుకుగా పెరిగినా, యజమాని కుటుంబానికి వచ్చిన కష్టాలన్నీ అలవోకగా తీర్చేస్తాడు. గుమాస్తాకి పుట్టిన బిడ్డ యజమాని ఇంట్లో పెరిగినా చేతకానివాడిలాగే ఉండిపోతాడు. పుట్టుకను బట్టి, వంట్లోని డిఎన్ఎ ని బట్టి మనుషుల సామర్థ్యాలు, వ్యక్తిత్వాలు రూపొందుతాయి అన్నది ఈ సినిమా సందేశం. గొప్పవాళ్ళ పిల్లలు గొప్పవాళ్ళే అవుతారు అని చెప్పడం దర్శకుని ఉద్దేశ్యం. "అలాంటి గొప్పవాడికి పుట్టిన నువ్వు గొప్పవాడివే అవుతావు" అని సన్ ఆఫ్ సత్యమూర్తి" సినిమాలో కూడా అనిపిస్తాడు ఇదే దర్శకుడు. పుట్టుకను బట్టే ఎక్కువ, తక్కువలు ఉంటాయన్నది కులతత్వవాదుల వాదన. మనువాదం కూడా ఆ ప్రాతిపదికనే ఉంటుంది. "పుట్టుకతోటే గొప్పవాళ్ళం మేము" అని విర్రవీగే అగ్రవర్ణ దురహంకారుల ధోరణికి దర్పణం. అయితే శాస్త్రజ్ఞులు అనేక జన్యు పరిశోధనలు చేసి మనుషుల పుట్టుకకు, వారి వారి సామర్థ్యాలకు సంబంధం లేదని తేల్చి చెప్పారు. అందుచేత ఈ "పాపులర్" దర్శకుడు మరియు చతుర సంభాషణల



రచయిత అత్యంత చతురతతో అత్యంత పనికిమాలిన చెత్త భావాలను, తిరోగమన దృక్పథాన్ని తన సినిమాల ద్వారా జనాల మెదళ్ళలోకి ఎక్కిస్తున్నాడన్నమాట. ఇతగాడిదే ఇంకో సినిమా 'జులాయి'. అందులో హీరో ఒక టీచర్ కొడుకు. చాలా త్వరగా గొప్పవాడైపోవాలనుకుని చిక్కుల్లో పడతాడు. వేల కోట్ల రూపాయల స్కామ్ చేసిన విలన్ల భరతం పట్టి ఆ సొమ్మును తిరిగి ఖాతాదారులకు అందజేస్తాడు. అసాధారణ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తాడు. ఐతే చివరిలో బుద్ధిగా ఒక సాధారణ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా జీవితం ప్రారంభిస్తాడు. అంతే కాదు, వేగంగా ఎదగాలనుకోవడం మధ్య తరగతి యువకులు చేయకూడని పని అని ఇంకొకడికి సలహా కూడా ఇస్తాడు. మళ్ళీ అదే సారాంశం. బలమైన టెక్నిక్‌తో, పంచ్ డైలాగులతో, హాస్యంతో మేళవించి ఈ చెత్త భావాలను సమాజంలోకి పంపించడం ఇతగాడి ప్రత్యేక ప్రతిభ. ఎవరి బతుకులు మారవని ఇతగాడు సందేశం ఇస్తున్నాడో, ఎవరు పుట్టుకతోటే అసమర్థులని చెప్తున్నాడో ఆ తరగతుల ప్రజలే ఇతగాడి సినిమాలను ఆదరిస్తున్నారు. ఇదో విషాద విచిత్రం. ఇక తానేం చూపించినా, ఏ డైలాగులు పలికించినా ఈ తెలుగు ప్రజలు ఆదరించక ఛస్తారా అన్న ధీమా ఈ పెద్ద మనిషిని ఆవరించినట్టుంది కాబోలు. 'గుంటూరు కారం' సినిమాలో ఏకంగా విలన్లకు మార్క్స్, లెనిన్ పేర్లను పెట్టాడు. అంతర్జాతీయ చారిత్రిక వ్యక్తుల పేర్లను పెట్టడం సినిమాల్లో ఇదే మొదటిసారి కాదు. గతంలో 'హిట్లర్' పేరుతో చిరంజీవి హీరోగా ఒక సినిమా వచ్చింది. హీరో అంటే పడని వ్యక్తులు అతడికి ఆ నిక్‌నేమ్ పెట్టినట్లు చూపించారు. అదే హీరోతో 'స్టాలిన్' అని మరో సినిమా తీశారు. ఈ స్టాలిన్ జనం తరపున నిలబడ్డాడు గనుక వివాదం లేదు. కాని 'గుంటూరు కారం'లో ప్రపంచ శ్రామిక జనావళి విముక్తికి బాటలు వేసిన మహనీయులు మార్క్స్, లెనిన్ పేర్లతో విలన్ల పాత్రలను సృష్టించడం చూస్తే కడుపులో వికారం కలుగుతోంది. శ్రమ అన్నా, శ్రామికులు అన్నా ఏవగింపు లేదా చిన్న చూపు ప్రదర్శించడం, ఆకర్షణీయమైన రీతిలో కార్పొరేట్ల పట్ల భ్రమలు పెంచడం, ఉద్యమాలను అవహేళన చేయడం, కమ్యూనిస్టులను సమాజానికి శత్రువులుగా చిత్రించడం–ఇందులో ఇంతవరకూ పాశ్చాత్య సినిమాలు ముందున్నాయి. ఇప్పుడు తామూ తీసిపోమనే విధంగా తెలుగులో పోటీ పడడానికి కొందరు తయారయ్యారు. 'గుంటూరు కారం' దర్శకుడు కూడా అదే కోవకి చెందుతాడు. ఆర్థిక, సామాజిక, లైంగిక వివక్షతలు సమాజంలో ఎంత పెచ్చుమీరిపోతున్నా, వాటి చాయలు మచ్చుకైనా ఈయనగారి చిత్రాల్లో కనిపించవు. వాటిని చిత్రించడానికి దమ్ము కావాలి. ఆ దమ్ము లేనివారు 'గుంటూరు కారం' తీస్తే ఏమౌతుంది? ఫ్లాప్ మాత్రమే ఔతుంది. గుంటూరు కారం చేవ వివక్షతను, అన్యాయాన్ని ఎదిరించి పోరాడే ప్రజా ఉద్యమాల్లో ఉంటుంది. ఎర్ర జెండా రెపరెపల్లో ఉంటుంది. ఆంధ్రలో కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది గుంటూరు జిల్లా. జాతీయోద్యమం లోనూ ఆ జిల్లాదే అగ్రస్థానం. ''అసలే విశాఖపట్నం వాళ్ళు ! ఉక్కు ముక్కల్తో కొడతారో ఏమిటో !'' అని 'శంకరాభరణం' సినిమాలో పొట్టి ప్రసాద్ డైలాగ్ ఒకటుంది. అలాగ, ''అసలే గుంటూరు వాళ్ళు!..'' ఊరుకుంటారా "మా కథలో మేం సృష్టించే పాత్రలకి మాకు తోచిన పేర్లను పెట్టుకునే స్వేచ్ఛ మాకు లేదా ?" అని అడగవచ్చు. ఆ విధంగా పేర్లు పెట్టడంలో ఔచిత్యం కనుమరుగైతే, నిలదీసే స్వేచ్ఛ కూడా ఉంటుంది కదా !

''కమ్యూనిస్టులు ఇంకెక్కడున్నారండీ! వాళ్ళ పని అయిపోయింది" అని అనుకుంటూ తమకు తాము ధైర్యం చెప్పుకుంటున్న వాళ్ళకి సడెన్‌గా మార్క్స్, లెనిన్ ఎందుకు గుర్తుకొచ్చారో! అలలుగా ఎగిసిపడుతున్న ఎర్ర జెండాల రెపరెపలు భయపెడుతున్నాయా? ఇతగాడే సంభాషణలు రాసిన సినిమా 'మల్లీశ్వరి'. ఇందులో హీరోయిన్ మీద హత్యా ప్రయత్నం జరిగిన తర్వాత ఆమె లాయర్ ''ఈ దాడి సంగతేమో గాని ఆస్తి కేసులో మాత్రం అవతలివాళ్ళు ఓడిపోతున్నారని ఖచ్చితంగా చెప్పగలను" అంటాడు. ఇప్పుడు అదే డైలాగ్‌ను తిప్పి మనమూ "సినిమాలో పేర్ల సంగతేమోగాని, అవతలి వాళ్ళకి కష్టజీవుల పోరాటాలంటే వణుకు ప్రారంభం అయిందని ఖచ్చితంగా చెప్పవచ్చు" అందాం.

# ఓటు మన అస్తిత్వం

ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా ఓటు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ఆ దేశ స్థితిగతులను ప్రభావితంచేసే శక్తి ఓటుకుంది. 'ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ప్రతి పౌరుడు తన అంతరంగంలో ప్రజాస్వామిక సంస్కారాన్ని అలవరుచుకోవాలి. ప్రజాస్వామ్య సంస్కారం బయట ఎక్కడి నుంచో వచ్చింది కాదు, మనలో నుంచే వచ్చింది' అంటాడు గాంధీజీ. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయా లంటే..ఆ ప్రజాస్వామ్యాన్ని సరైన దిశలో నడిపించగల ప్రజాప్రతినిధులను ఎన్నుకునే బాధ్యత, హక్కు తమదేనని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల మనోభావాలను ప్రకటించే ఆయుధం ఓటు. ఇది భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు. 'ఓటు అనే ఆయుధంతో/ పోరాడుతావో/ నోటు అనే వ్యసనంతో/ మరణిస్తావో'నని ఓ కవి అన్నట్టు–ఆ ఓటు.. నోటుకు లొంగిపోతే ప్రజలు ప్రశ్నించేతత్వాన్ని కోల్పోయే పరిస్థితి ఎదురవుతుంది. భారత రాజ్యాంగంలోని 324 అధికరణం ద్వారా కల్పించిన ఈ సార్వత్రిక ఓటు హక్కు 1950 నుంచి అమల్లోకి వచ్చింది. ఓటుకున్న ప్రాధాన్యతను, విలువను దేశ ప్రజలందరికీ తెలియజెప్పేందుకు, అర్హులైన యువతీయువకులను ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాది జనవరి 25న 'జాతీయ ఓటర్ల దినోత్సవం' నిర్వహిస్తారు. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గతేడాది నుంచీ ఓటర్ల జాబితా సవరణలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బోగస్ ఓట్లు చర్చనీయాంశంగా మారింది. మృతులు, వలస వెళ్ళిన వారి ఓట్లు తొలగించకపోవడం, ఇతర ప్రాంతాల వారి పేర్లు జాబితాలో నమోదు




చేయడం, ఒకే ఇంటి నెంబరులో పది–ఇరవై మంది కంటే మించి ఓటర్లు వుండడం వంటి అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. తిరుపతి ఉపఎన్నికలో 30 వేలకు పైగా ఓటర్ గుర్తింపు కార్డులు ఆనాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన ఐఎఎస్ ఆఫీసర్ ఐడీ నుంచే డౌన్‌లోడ్ అయినట్టు నిర్ధారణ అవడంతో ఎన్నికల సంఘం సదరు అధికారిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఓట్ల తొలగింపునకు భారీ ఎత్తున దరఖాస్తులు రావడమే దీనికి కారణం. సాధారణంగా ఎవరైనా వ్యక్తి మరణిస్తేనో, ఇతర ప్రాంతాలకు వెళితేనో ఓటు హక్కును తొలగించాలని ఫారం–7 దరఖాస్తులు సమర్పిస్తారు. అయితే, ఇటీవల ప్రత్యర్థి పార్టీలకు చెందిన వారి ఓట్లను తొలగించేందుకు భారీగా ఫారం–7 దరఖాస్తు చేసినట్లు తీవ్ర ఆరోపణలొచ్చాయి. అన్నిరకాల ఎన్నికల్లోనూ ఈ బోగస్ ఓట్లు నమోదవుతున్నాయి. దీనిపై అధికార, ప్రధాన ప్రతిపక్షం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడమూ పరిపాటిగా మారింది. రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కలిగించే విధంగా బోగస్ ఓట్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఏదిఏమైనా ఎన్నికలకు ప్రాథమిక ఆధారం ఓటర్ జాబితా. అది తప్పుల తడికగా వుంటే జరిగే ఎన్నిక కూడా అలాగే వుంటుంది. అయోగ్యులు అందలం ఎక్కడానికి అది తొలి మెట్టు అవుతుంది. కాబట్టి ఓటరు జాబితా ప్రక్షాళన జరిగితీరాలి. అర్హులందరూ జాబితాలో వుండేట్లు, అనర్హులు ఒక్కరు కూడా లేకుండా ఓటరు జాబితాలను పకడ్బందీగా రూపొందించడం ఎన్నికల కమిషన్ బాధ్యత. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలి. 'కూటికి గుడ్డకున్ ప్రజలు, కొంగరవోవుచుండ నీటుగా/ మోటారూబండ్లపై నగదు మూటలతో కలవారి వోటు భి/ క్షాటన సాగుచున్నయది జాగ్రత! దేశ నివాసులారా! మీ/ యోటులు స్వీయభారత సముజ్వల గాత్రికి సూత్ర బంధముల్' అంటాడు జాషువా. అయోగ్యులకు ఓటు వేస్తే దేశాన్ని సమస్త కష్టాలకు గురిచేస్తారని 60వ దశకంలోనే ఆయన హెచ్చరి ంచాడు. క్రియాశీలకంగా పాల్గొనాల్సిన యువత.. రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. సాధారణ ఎన్నికల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో తక్కువ ఉంటోంది. చదువుకున్న వారు ఓటింగ్‌పై ఆసక్తి చూపడం లేదు. 'మీకు ఓటు హక్కు ఇచ్చింది రాజులా బతకమని, బానిసలా బతకమని కాదు' అంటారు అంబేద్కర్. 'ప్రతి ఓటును లెక్కించడం, ఏ ఒక్క ఓటరును వదిలిపెట్టకూడదు' అన్న థీమ్‌తో ఈ ఏడాది నిర్వహించే ఓటర్ల దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. పాత, కొత్త ఓటర్లు మునిసిపాలిటీ దాలో తమ ఓటును సరిచూసుకోవాలి. రాజ్యాంగం ఇచ్చిన హక్కును సద్వినియోగం చేసుకోవాలి. 'జాగ్రత్త/ ప్రతీ ఓటూ/ ఒక పచ్చి నెత్తురు మాంసం/ చూస్తూ చూస్తూ వేయకు ఎదో గద్దకు/ అది కేవలం కాగితం మీద గుర్తు కాదు/ జీవితం కింద ఎర్తు' అంటాడు అలిశెట్టి ప్రభాకర్. విచక్షణతో ఓటు.

## పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసిన డా.కోట రాంబాబు దంపతులు



మధిర జనవరి 21 ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఖమ్మం లోని తన క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా నాయకులు డా.కోట రాంబాబు, డా.అరుణ కుమారి దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా జిల్లా అభివృద్ధి తను వంతు తను సహాయం చేస్తూ ఆయన నుండి నూరేళ్లు ఆరోగ్యం ఆయుష్ ఉండాలని జిల్లా అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళ్లాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కోట రాంబాబు దంపతులకు పాల్గొన్నారు

## స్వైటెక్, ఓస్టాపెంకో ఔట్..

### ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో పెను సంచలనం నమోదైంది. టాప్‌సీడ్, నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల విజేత ఇగా స్వైటెక్ అనూహ్యంగా మూడోరౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. శనివారం జరిగిన మూడోరౌండ్ పోటీలో పోలండ్‌కు చెందిన స్వైటెక్ 6-3, 3-6, 4-6తో అన్‌సీడెడ్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన నొస్కోవా చేతిలో ఓడింది. మరో పోటీలో 18వ సీడ్ అజరెంకా(రష్యా) 6-1, 7-5తో 11వ సీడ్, ఓస్టాపెంకో(లాత్వియా)ను ఓడించింది.

**ప్రి క్వార్టర్స్‌కు మెద్వదేవ్, అల్కారాజ్..**

2వ సీడ్, స్పెయిన్‌కు చెందిన అల్కరాజ్ 3వ సీడ్ మెద్వదేవ్(రష్యా) ప్రి క్వార్టర్స్‌కు చేరారు.మూడోరౌండ్‌లో అల్కరాజ్ 6-1, 6-1, 1-0 షంగ్(చైనా)పై మెద్వదెవ్ 6-3, 6-4, 6-3తో 27వ సీడ్ అగర్ అలియాస్సిమ్(కెనడా) ఓడించారు.

## ఫైనల్‌కు చిరాగ్-సాత్విక్

### సెమీస్‌లో ఓడిన ప్రణయ్

**న్యూఢిల్లీ:** ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ సింగిల్స్‌లో భారత్ పోరాటం ముగియగా.. పురుషుల డబుల్స్‌లో చిరాగ్‌శెట్టి-సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి జంట ఫైనల్లోకి దూసుకెళ్లింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్‌లో చిరాగ్-సాత్విక్ జంట 21-18, 21-14తో మలేషియాకు చెందిన షో-వుయ్-ఆరోన్(మలేషియా)ను చిత్తుచేశారు. ఫైనల్లో కొరియా జంటతో పోటీపడనున్నారు. ఇక పురుషుల సింగిల్స్ రెండో సెమీస్‌లో 8వ సీడ్ ప్రణయ్ 15-21, 5-21తో 6వ సీడ్ షీ-యు(చైనా) చేతిలో వరుస సెట్లలో ఓడాడు. రెండో సెమీస్‌లో నరోకాపై లీ-ఛౌక్ యు(చైనా) 21-13, 15-21, 21-19తో గెలిచాడు. ఇక మహిళల సింగిల్స్ ఫైనల్లోకి తైజు-యింగ్(చైనీస్ తైపీ), చెన్-యుఫీ (చైనా) ప్రవేశించారు. 4వ సీడ్ తైజు 21-13, 21-18తో యో-జియా-మిన్(సింగపూర్)ను, 2వ సీడ్ చెన్-యుఫీ 21-13, 21-18తో సహచర క్రీడాకారిణి వాంగ్-జి-యును ఓడించారు.

## ఆంధ్రకు ఆధిక్యత

### అస్సాంతో రంజీట్రోఫీ మ్యాచ్

**డిస్పూర్(అస్సాం):** రంజీట్రోఫీ మూడో లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు పట్టు బిగిస్తోంది. అస్సాంతో మురళీధర్ జలన్ ఔట్‌డోర్ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో అస్సాంను 160పరుగులకే పరిమితం చేసిన ఆంధ్ర 28పరు గుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యతను సంపాదించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోయి 147 పరుగులు చేసింది. హనుమ విహారి (48), కెప్టెన్ రికీ బుయ్(52) అర్ధసెంచరీతో రాణించారు.

**హైదరాబాద్ గెలుపు..**

ప్లేట్ గ్రూప్‌లో హైదరాబాద్ జట్టు ఇన్నింగ్స్ 198పరుగుల తేడాతో సిక్కింపై ఘన విజయం సాధించింది. హైదరాబాద్ జట్టు తొలి ఇన్నింగ్స్ 4వికెట్ల నష్టానికి 463పరుగులు చేయగా.. సిక్కిం జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 79పరుగులకు, రెండో ఇన్నింగ్స్‌లో 186పరుగులకు ఆలౌట్ చేసింది.

## స్టేట్ లెవెల్ కరాటే పోటీలు ప్రారంభించిన శ్రీనిధి స్కూల్ అధినేత అంజన బాబు



మధిర, జనవరి 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీపరిధిలోమొట్టమొదటిసారిగా మధిరలో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనిధి స్కూల్ అధినేత అంజన్ బాబు ఆధ్వర్యంలో వీరన్న కరాటే అకాడమీ వారి సౌజన్యంతో స్టేట్ లెవెల్ కరాటే పోటీలు ప్రారంభించబడినవి ఈ సందర్భంగా అంజన్న బాబు మాట్లాడుతూ క్రీడలు పట్ల ప్రజల్లో అవగాహన రావాలని క్రీడలకు ప్రోత్సహిస్తూ విద్యార్థుల్లో ఉత్సాహంగా పాల్గొంటారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికారులు పాల్గొన్నారు

## ఇల్లందులపాడు ఆంజనేయ స్వామి దేవాలయంలో స్థలదాత శిలాఫలకం ఏర్పాటు



మధిర రూరల్ జనవరి 21 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఇల్లందులపాడు గ్రామంలోసామినేని నర్సయ్య వెంకమ్మ జ్ఞాపకార్థంగా శ్రీఆంజనేయస్వామి దేవాలయానికి ఆనాడు స్థలంను దాతగా వితరణ ఇచ్చినందుకు వారి మనవడైన సామి నేని రామనాథం ఇల్లందలపాడు ఆంజనేయ స్వామి దేవాలయంలో వారి తాతగారు పేరిట స్థలం వితరణ శిలాఫలకాన్ని నూతనంగా ఏర్పాటు చేయించారు ఈ సందర్భంగా సామినేని రామ నాదం సుజాత గార్ల దంపతులు ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి స్థలం ఇచ్చినందుకు వారి తాత నాయనమ్మ స్మరించుకున్నారుశిలా ఫలకం ఏర్పాటు కు తమకు సహకరించిన గ్రామ పెద్దలకు ఆలయ కమిటీ సభ్యులకు గ్రామస్థులకు వారు కృతజ్ఞతలు తెలుపుకున్నారు

## కోర్టు ఆవరణంలో పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి బిహెచ్ జగ్జీవన్ కుమార్



మధిర జనవరి 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభించి ,నిర్వహించుటకు గాను భవనాలను పరిశీలించు నిమిత్తం జిల్లా న్యాయమూర్తి బీహెచ్. జగ్జీవన్ కుమార్ మధిర విచ్చేశారు. ఈ సందర్భంగా మధిర లోని సమీకృత రైతుబజార్, మార్కెట్ యార్డ్ భవనాలను పరిశీలించారు. అదేవిధంగా మధిర పాత కోర్ట్ భవనంలో ఉన్న రికార్డు రూమ్ ను వెంటనే తరలించి ,కొత్త భవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ఆర్ ఎండ్ బి అధికార్లకు సూచించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సాధ్య మైనంత తొందరగా సబ్ కోర్ట్ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు . అందుకుగాను మధిర ప్రాంత ప్రజల తరపున న్యాయవాదులు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కోర్ట్ న్యాయమూర్తి శ్రీ టి. కార్తీక్ రెడ్డి, తహశీల్దార్, ఆర్ ఎండ్ బి అధికారులు, మున్సిపల్, మార్కెటు యార్డు ,పోలీసు అధికారులతో పాటు న్యాయవాదులు కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు

### అసెంబ్లీ ప్రాంగణంలో

# ఫూలే విగ్రహం పెట్టండి

**హైదరాబాద్:** మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహాన్ని తెలంగాణ శాసన సభా ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఈమేరకు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఆధునిక భారతదేశంలో పునరుజ్జీవన ఉద్యమ పితామహుడిగా మహాత్మా జ్యోతీరావు పూలే కృషి చిరస్మరణీయం అన్నారు. అణగారిన వర్గాల పట్ల, మహిళల పట్ల వివక్షకు చరమగీతం పాడుతూ ఈ దేశంలో సామాజిక సమానత్వానికి బాటలు వేసిన ఆద్యులు అని కొనియాడారు. సంఘాన్ని సంస్కరిస్తూనే వివక్షకు గురైన వర్గాల గుడిసెలో అక్షర దీపం వెలిగించిన కాంతిరేఖ పూలే అన్నారు. మహోన్నతమైన ఈ వ్యక్తిత్వం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, పూలేను తన గురువుగా అంబేద్కర్ ప్రకటించుకున్నారని గుర్తుచేశారు. ఉన్నతమైన, ఉదాత్తమైన ప్రజాస్వామిక భావనలు చట్టసభల్లో నిరంతరం ప్రతిఫలించాలనే ఉద్దేశంతో మహనీయుల విగ్రహాలను ఆ ప్రాంగణంలో నెలకొల్పడం గొప్ప ఆదర్శం అన్నారు. గతంలో భారత జాగృతి నేతృత్వంలో జరిగిన ఉద్యమంతో ఉమ్మడి రాష్ట్రంలోనే అసెంబ్లీ ప్రాంగణంలో డా.అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేశామన్నారు. ఇది మనందరికీ గర్వకారణం అన్నారు. సమానత్వ స్ఫూర్తిని అనునిత్యం చట్టసభల స్మృతిపథంలో నిలిపే సదుద్దేశంతో మహాత్మా జ్యోతీరావు పూలే విగ్రహ ఏర్పాటు కూడా తెలంగాణ అసెంబ్లీలో జరగడం అవసరమని కవిత కోరారు.



### మాకు ఆహ్వానం అందలే

అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి తమకు ఆహ్వానం అందలేదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. 'బీఆర్ఎస్ కు ఇన్విటేషన్ రాలేదు. రాముడు అందరివాడు. కొందరివాడు కాదు. ఏదో ఒక సందర్భంలో అయోధ్యకు వెళ్లి రామయ్యను దర్శించుకుంటం' అని తెలిపారు.

## రోడ్డు పక్కన రేలింగ్‌ను ఢీకొట్టిన కారు

- ముగ్గురు మృతి.. ఇద్దరికి తీవ్ర గాయాలు

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:

రంగారెడ్డి జిల్లా పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కారు రోడ్డు పక్కన రేలింగ్‌ను ఢీకొట్టడంతో ముగ్గురు మృతిచెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది. ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఓ కారు శనివారం తెల్లవారు జామున చాంద్రాయణ గుట్ట నుంచి మామిడిపల్లి వెళుతున్నది. అయితే అతివేగం, నిర్లక్ష్యంగా నడపటం వల్ల మార్గమధ్యలో హార్డ్‌వేర్ పార్క్ సమీపంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న రేలింగ్‌ను ఢీకొట్టింది. దాంతో కారు నుజ్జు నుజ్జు కావటంతోపాటు డ్రైవింగ్ చేస్తున్న హుస్సేనిహలాం పత్తే దర్వాజాకు చెందిన మహమ్మద్ సాజిద్(18), హస్సన్‌నగర్‌కు చెందిన మహమ్మద్ అక్బర్(22), లంగర్‌హౌస్‌కు చెందిన వివాహిత నజ్రియా బేగం(23) అక్కడికక్కడే మృతిచెందారు. హస్సన్‌నగర్‌కు చెందిన నాయిముద్దిన్, ముస్కాన్ మేహరాజ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరినీ ప్రయివేటు ఆస్పత్రికి పంపించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.











**కావలెను**

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315














డివైఎఫ్ఐ ఆధ్వర్యాన నిర్వహించిన మానవహారంలో ఎంవి.గోవిందన్ తదితరులు

# కేరళపై ఇంత నిర్లక్ష్యమా?

- కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టిన ప్రజానీకం
- లక్షలాది మందితో 651 కిలోమీటర్ల మానవహారం

**తిరువనంతపురం/న్యూఢిల్లీ బ్యూరో :** కేరళ విషయంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న శత్రుత్వ వైఖరిని నిరసిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యాన లక్షలాది మంది ప్రజలు శనివారం మానవహారం నిర్వహించారు. రాష్ట్రంలో ఉత్తర ప్రాంతం చివరలో ఉన్న కాసర్‌గోడ్ రైల్వే స్టేషన్ నుంచి దక్షిణాన చివరన ఉన్న తిరువనంతపురంలోని రాజ్‌భవన్ వరకూ 651 కిలోమీటర్ల పొడవున నిర్వహించిన మానవహారంలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ముక్తకంఠంతో నిరసించారు. మానవహారం ఏర్పడడానికి ముందు జరిగిన భారీ బహిరంగ సభను సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ ప్రారంభించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కాసర్‌గోడ్ రైల్వే స్టేషన్ ఎదురుగా జరిగిన సభను డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు ఎఎ రహీం ప్రారంభించారు.

డివైఎఫ్ఐ తొలి జాతీయ అధ్యక్షుడుగా పనిచేసిన సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు ఇపి జయరామన్ రాజ్‌భవన్ సమీపంలో మానవహారం చివరన నిలబడ్డారు. మానవహారం కార్యక్రమానికి వివిధ జిల్లా కేంద్రాల్లో డివైఎఫ్ఐ జాతీయ, రాష్ట్ర నాయకులు నేతృత్వం వహించారు. మానవహారంలో పాల్గొన్న లక్షలాది మంది ప్రజలు సరిగ్గా సాయంత్రం ఐదు గంటలకు ఒకేసారి ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. 'కేంద్రం నిర్లక్ష్యాన్ని మనం సహించాల్సిన అవసరం ఉన్నదా?' అనే నినాదంతో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. రైల్వే ప్రయాణికుల ఇబ్బందులు, నియామకాలపై కేంద్రం విధించిన నిషేధం, కేరళపై కేంద్రం విధించిన ఆర్థిక ఆంక్షలు వంటి అంశాలు ఈ మానవహారంలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, సాంస్కృతిక నేతలు, విద్యార్థి సంఘాల కార్యకర్తలతో పాటు పది లక్షలకు పైగా యువత ఈ మానవహారంలో భాగస్వామి అయింది.

**కేంద్రం వివక్షపై ఫిబ్రవరి 8న ఢిల్లీలో కేరళ సిఎం, ప్రజా ప్రతినిధుల ధర్నా**

కేరళ రాష్ట్రాన్ని, రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, బిజెపియేతర రాష్ట్రాల పట్ల వివక్షను నిరసిస్తూ కేరళలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) ఆధ్వర్యాన ఫిబ్రవరి 8న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో సహా రాష్ట్ర మంత్రులు, ఎల్‌డిఎఫ్ ఎమ్మెల్యేలు, ఎంపిలు పాల్గొంటారు. కేంద్రం రాజ్యాంగ విరుద్ధంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకుంటోందని, రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటుందని ఎల్‌డిఎఫ్ విమర్శించింది. ఎల్‌డిఎఫ్ కన్వీనర్ ఇపి జయరాజన్ కాంగ్రెస్, ఇతర యుడిఎఫ్ భాగస్వామ్య పార్టీలను ధర్నాలో పాల్గొనవలసిందిగా అభ్యర్థించగా, కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) తిరస్కరించింది. ధర్నాలో పాల్గొనకూడదని యుడిఎఫ్ నాయకత్వం ఏకగ్రీవంగా నిర్ణయించిందని ప్రతిపక్ష నేత విడి సతీశన్ తెలిపారు. ప్రతిపక్ష నేత సతీశన్, ప్రతిపక్ష ఉపనేత, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) నాయకుడు పికె కున్హాలికుట్టితో కేంద్రం దుర్మార్గ వైఖరిపై సిఎం పినరయి విజయన్ చర్చలు జరిపారు. అయినప్పటికీ కాంగ్రెస్, యుడిఎఫ్ ముందుకు రాలేదు. యుడిఎఫ్ నిర్ణయంపై కేరళ రాజకీయ వర్గాల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

## జార్ఖండ్ సిఎంను విచారిస్తున్న ఇడి

**రాంచి :** మనీ లాండరింగ్ కేసులో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఆయన అధికార నివాసంలో శనివారం ఇడి అధికారులు విచారించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. పాలక జార్ఖండ్ ముక్తి మోర్చా ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు కూడా అయిన సోరెన్ గతంలో ఇడి జారీ చేసిన ఏడు సమన్లను నిర్లక్ష్యం చేశారు. చివరగా ఎనిమిదోసారి జారీ చేసిన ఆదేశాలకు ఆయన సమ్మతి తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో సోరెన్ నివాసానికి చేరుకున్న ఇడి అధికారులు ఆరు గంటలపైనే విచారించారు. అధికార నివాసం చుట్టూ జరిగే కార్యకలాపాలను కనిపెట్టేందుకు భద్రతా సిబ్బంది హై రిజల్యూషన్ బాడీ కెమెరాలను ఉపయోగిస్తున్నారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో రేషన్ పంపిణీ కుంభకోణంలో విచారణ జరుపుతున్న సందర్భంగా ఇడి అధికారులపై దాడులు జరిగిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నారు. సోరెన్ ఇంటి చుట్టూ 144వ సెక్షన్ విధించారు. జెఎంఎం ఎంఎల్‌ఏలు అత్యవసరంగా సమావేశమయ్యారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఇక్కడ భేటీ అయినట్లు జెఎంఎం ప్రధాన కార్యదర్శి, ప్రతినిధి సుప్రియో భట్టాచార్య

## నార్వేలో హక్కుల కార్యకర్తలపై కేసులు

**ఓస్లో:** రెయిన్ డీర్లను పెంచుకోవడానికి సామి ఆదివాసీలకు గల హక్కును లాగేసుకున్న ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధించిన 20 మంది హక్కుల కార్యకర్తలపై నార్వే పోలీసులు అక్రమ కేసులు బనాయించారు. ప్రభుత్వం విధించిన జరిమానాను చెల్లించేందుకు వీరు నిరాకరించారు. దీనిపై మార్చిలో ఓస్లోలో విచారణ జరగనుంది.

## డ్రోన్ జలాంతర్గామిని పరీక్షించిన ఉత్తర కొరియా

**ప్యాంగ్యాంగ్ :** దక్షిణ కొరియా, అమెరికా, జపాన్ ఇటీవల నిర్వహించిన సంయుక్త నావికా విన్యాసానికి ప్రతిగా నీటి అడుగున ఉన్న లక్ష్యాలపైనా దాడి చేయగల అణు జలాంతర్ డ్రోన్‌ను ఉత్తర కొరియా పరీక్షించినట్లు అధికారులు శనివారం తెలిపారు.ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ దక్షిణ కొరియాతో శాంతియుత పునరేకీకరణ అనే తన దీర్ఘకాలిక లక్ష్యాన్ని విరమించుకుంటున్నట్లు తెలిపారు.

## ద్రవ్యోల్బణ కట్టడే లక్ష్యం : ఆర్‌బిఐ గవర్నర్

**న్యూఢిల్లీ :** ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడమే రిజర్వ్ బ్యాంక్ తొలి ప్రాధాన్యతని గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. ఆ తర్వాతే వడ్డీ రేట్ల తగ్గింపు యోచన ఉంటుందన్నారు. వడ్డీ రేట్లను ఇప్పట్లో తగ్గించే ఆలోచనేమీ లేదన్నారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తగ్గించడంపైనే దృష్టి కేంద్రీకరించామన్నారు. వడ్డీ రేట్ల తగ్గింపుపై చర్చ కూడా జరగడం లేదన్నారు.

## అసోంలో రాహుల్ యాత్ర బ్యానర్లు ధ్వంసం

**దిస్‌పూర్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ న్యాయ్ యాత్రకు సంబంధించిన బ్యానర్లను అస్సాంలో కొందరు దుండగులు ధ్వంసం చేశారు. రాష్ట్రంలో మూడు రోజుల పాటు కొనసాగిన రాహుల్ యాత్ర శనివారం అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రవేశించింది. అస్సాంలోని ఉత్తర లఖింపూర్‌లో యాత్ర కోసం ఏర్పాటు చేసిన బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగులను శుక్రవారం రాత్రి దుండగులు ధ్వంసం చేశారని అస్సాం పిసిసి మీడియా కమిటీ చీఫ్ భరత్ నారహ్ తెలిపారు. 'పడవల్లో బ్యాటరీలను తొలగించారు. బంకుల్లో పెట్రోల్ నిల్వలు లేకుండా చేశారు.



## డైరెక్టర్ త్రివిక్రమ్ ఓ అజ్ఞాని

- 'గుంటూరు కారం' సినిమాలో విలన్ల పాత్రల పేర్లను తొలగించాలి
- వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్
- త్రివిక్రమ్ దిష్టిబొమ్మ దగ్ధం

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:

సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ అజ్ఞానం నుంచి బయటపడాలని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నేతలు అన్నారు. గుంటూరు కారం సినిమాలో విలన్ల పాత్రలకు పెట్టిన మార్క్స్, లెనిన్ పేర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. సినిమా దర్శకుడు త్రివిక్రమ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ శనివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ.. సమ సమాజం కావాలని, ఆకలి, పేదరికం పోవాలని కోరుకున్న మార్క్స్, లెనిన్ పేర్లను గుంటూరు కారం సినిమాలో విలన్ల పాత్రలకు పెట్టడం వారిని అవమానించడమేనన్నారు. మహనీయులను అగౌరపరిచే విధంగా ఉన్న సన్నివేశాలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. త్రివిక్రమ్‌కు చిత్తశుద్ధి ఉంటే మార్క్స్, లెనిన్ జీవితాల ఆధారంగా సమాజ గమనానికి ఉపయోగపడే విధంగా సినిమాలు తీయగలరా అని ప్రశ్నించారు. పీడీఎస్‌యూ నాయకులు ఎస్.నాగేశ్వరరావు, పి.రామకృష్ణ మాట్లాడుతూ.. మార్క్స్, లెనిన్ రచించిన సిద్ధాంతం ఆధారంగా అనేక దేశాల్లో విముక్తి పోరాటాలు జరిగాయని, పేదరికం నుంచి విముక్తి పొందారని తెలిపారు. అలాంటి మహోన్నత వ్యక్తుల పేర్లను విలన్లకు పెట్టడం సిగ్గుచేటన్నారు. త్రివిక్రమ్ తక్షణమే పేర్లను తొలగించాలని లేకపోతే ఆయన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం గుంటూరు కారం సినిమాలో మార్క్స్, లెనిన్ పేర్లను తొలగించాలని కోరుతూ ఫిల్మ్ చాంబర్‌లో సెక్రటరీ దామోదర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.మమత, అశోక్ రెడ్డి, లెనిన్, జె.రమేష్, స్టాలిన్, శ్రీమాన్, పీడీఎస్‌యూ నాయకులు పి.మహేష్, ఏఐవైఎఫ్ నాయకులు ధర్మేంద్ర, పీవైఎల్ నాయకులు కృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు చైతన్య యాదవ్, వెంకట్ పాల్గొన్నారు.

## దేశాన్ని బలమైన శక్తిగా మార్చడమే లక్ష్యం

- కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి రాజ్‌కుమార్ సింగ్



నవతెలంగాణ - బీబీనగర్

భారతదేశాన్ని అన్ని రంగాల్లోనూ ప్రపంచంలోనే బలమైన శక్తిగా మార్చడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని కేంద్ర విద్యుత్ శాఖ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి రాజ్ కుమార్‌సింగ్ అన్నారు. శనివారం యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్‌లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పదేండ్లలో జరిగిన ప్రగతిని ప్రజల దగ్గరకు తీసుకెళ్లడానికి వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ విద్యుత్ కనెక్షన్, తాగునీరు, పేదలకు పక్కా ఇళ్లు అనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ఇప్పటివరకు మూడు కోట్ల మందికి పక్కా ఇండ్లు ఇచ్చినట్టు చెప్పారు. ఈ పదేండ్లల్లో 25 కోట్ల మందిని పేదరికం నుంచి పైకి తీసుకొచ్చామన్నారు. ప్రపంచంలో మూడో ఆర్థిక అభివృద్ధి చెందిన దేశంగా నిలిచామని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించామని, జన ఔషధ కేంద్రాలను ప్రారంభించినట్టు తెలిపారు. పేదలకు వైద్య సహాయంలో భాగంగా ఎయిమ్స్ సేవలు విస్తృతం చేశామన్నారు. ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా మాట్లాడుతూ.. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఎయిమ్స్ ఆస్పత్రి ఆరు గ్రామాలను దత్తత తీసుకున్నట్టు చెప్పారు. దత్తత గ్రామాల్లో ప్రజలకు వైద్య పరీక్షలు, సేవలు అందించామన్నారు. వసుంధర సమ భావన సంఘం, ఇతర 20 సంఘాలకు కలిపి మూడు కోట్ల రూపాయల విలువగల చెక్కును కేంద్రమంత్రి చేతుల మీదుగా లబ్దిదారులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల ఆధునిక కలెక్టర్ వీరారెడ్డి, బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ రితేష్ కుమార్, కెనరా బ్యాంక్ ఏజీఎం శాంతి కుమార్, స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ జనరల్ మేనేజర్ కుమార్, ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ బిపిన్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 22న మాకు భద్రత కల్పించండి

- పోలీసుల్ని ఆశ్రయించిన అయోధ్యలోని ముస్లింలు

**అయోధ్య :** ఈ నెల 22న రామ మందిరం ప్రారంభం నేపథ్యంలో తమకు భద్రత కల్పించాలని అయోధ్యలోని ముస్లింలు పోలీసుల్ని ఆశ్రయించారు. సోమవారం కొన్ని లక్షల మంది అయోధ్యకు రానున్నారని, అవాంఛనీయ సంఘటనలు జరుగుతాయనే భయాందోళనలు కలుగుతున్నాయని పోలీసులకు ముస్లింలు వెల్లడించారు. అయోధ్యలో నివాసం ఉండే హిందువులు గురించి తమకు ఎలాంటి భయం లేదని, అయితే బయట నుంచి వచ్చే వ్యక్తులు ఏమి ఆలోచిస్తున్నారో, ఏమి ప్లాన్ చేస్తున్నారో తమకు తెలియదని ముస్లింలు తెలిపారు. 'ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగవని అధికారులు మాకు హామీ ఇచ్చారు. అయితే లక్షలాది మంది యాత్రికుల్లో ఖచ్చితంగా భిన్నమైన ఉద్దేశాలు కలిగి ఉంటారు' అని ముస్లింలు తెలిపారు. అయోధ్యలో 1990, 1992 సంవత్సరాల్లో మతపరమైన సంఘటనలు జరిగిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ' ఈ నెల 22 నుంచి అయోధ్యకు పెద్ద సంఖ్యలో బయటి వ్యక్తులు సందర్శిస్తారని అంచనా వేస్తున్నారు. కాబట్టి అయోధ్యలో నివసిస్తున్న ముస్లింలు ప్రాణ, ఆస్తి, ప్రార్థన స్థలాలు గురించి భయపడుతున్నారు. అలాగే గత అనుభవాల దృష్ట్యా తీన్ వాలీ మసీదు, గోల్ చౌరహా సయ్యద్‌బారా, బేగంపురా, దురాహి కువాన్, మొఘల్‌పుర వంటి ప్రాంతాల్లో కట్టుదిట్టమైన నిఘా, భద్రత కోసం అభ్యర్థిస్తున్నాం' అని ముస్లింలు తెలిపారు. ఈ మేరకు అయోధ్య డివిజన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికే కొందరు ముస్లింలు తమ పిల్లలను, మహిళా కుటుంబ సభ్యులను ఇతర పట్టణాల్లోని బంధువులు, స్నేహితుల ఇళ్లకు పంపినట్లు తెలిపారు.

# యశోద ఆస్పత్రిలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్, లైవ్ వర్క్‌షాప్

## ఎక్మోపై మూడ్రోజుల కార్యక్రమం

హైదరాబాద్:

హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద ఆస్పత్రిలో ఎక్మో సొసైటీ ఆఫ్ ఇండియా ద్వారా ఎక్మో(ఈసీఎంఓ)పై 13వ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ అండ్ లైవ్ వర్క్‌షాప్ శనివారం ప్రారంభమైంది. మూడ్రోజుల పాటు జరిగే ఈ వర్క్‌షాప్‌కు దేశ నలుమూలల నుంచి సుమారు 1000 మందికి పైగా ఎక్మో వైద్యులు, క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు పాల్గొన్నారు. దశాబ్ద కాలంలో భారతదేశంలో జరిగిన అతిపెద్ద ఎక్మో సమావేశాలలో ఇది ఒకటి.




ఈ సందర్భంగా యశోద హాస్పిటల్స్ డైరెక్టర్, డాక్టర్ పవన్ గోరుకంటి మాట్లాడుతూ.. దాదాపు 40 ఏండ్ల కిందటే ఎక్మోకు రూపకల్పన జరిగినా పరిశోధనలు, వాడకంలో అనుభవాల కారణంగా ఎక్మో ఉపయోగించడం చాలా తక్కువగా ఉండేదన్నారు. ఇప్పుడు ఎక్మో పరికరం వ్యక్తి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న సమయాల్లో గుండె, ఊపిరితిత్తులు పనిచేయని సమయంలో ఉపయోగకరంగా మారిందన్నారు. దేశంలో కోవిడ్ మహమ్మారి తర్వాత ఎక్మో అవసరం పెరిగిందని చెప్పారు. కోవిడ్ సమయంలో ఎక్కువ మంది రోగులను 'ఎక్మో' సహాయంతో కాపాడిన ఆస్పత్రుల్లో యశోద హాస్పిటల్స్ ఒకటి అన్నారు. ఎక్మో మద్దతు, ఊపిరితిత్తుల మార్పిడితో ప్రాణాలను కాపాడేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అత్యధిక సంఖ్యలో 100 కంటే ఎక్కువ ఎయిర్ అంబులెన్స్ బదిలీలు యశోద హాస్పిటల్స్‌కు జరిగాయని తెలిపారు. ఈ సదస్సు నైపుణ్యాన్ని పంచుకోవడంపై దృష్టి సారించి, రోగుల సంరక్షణలో ఆవిష్కరణ, సహకారం, శ్రేష్ఠతను పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు.

యశోద హాస్పిటల్స్ సీనియర్ క్రిటికల్ కేర్ మెడిసిన్ స్పెషలిస్ట్, డాక్టర్ వెంకటరామన్ కోలాలి మాట్లాడుతూ.. మరణం అంచు నుంచి మళ్లీ నిండు జీవితం వైపు మళ్లించే పరికరం ఎక్మో అన్నారు. వ్యక్తి గుండె, ఊపిరితిత్తులు పని చేయని సమయంలో ఎక్మో పరికరాన్ని ఉపయోగించి ఆ వ్యక్తి శ్వాసకోశాలు, గుండె చేసే పనులను శరీరం బయట చేస్తారని తెలిపారు. ఎక్మో ఆపరేటింగ్‌లో ఉన్న వివిధ సంక్లిష్టతలను అర్థం చేసుకోవడంతోపాటు ఎక్మో వైద్య రంగంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ అంతర్జాతీయ వైద్య నిపుణులతో వారి అనుభవాలను పంచుకునే విధంగా ఈ సదస్సు రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ సదస్సు లో అడల్ట్ అండ్ పీడియాట్రిక్ వైద్యులు, పారామెడికల్ స్టాఫ్ పెర్ఫ్యూజనిస్ట్ నర్సింగ్, రెస్పిరేటరీ థెరపిస్ట్‌లు పాల్గొన్నారు.

# పాటలతో పాఠాలు

**పుస్తకాల్లోని పాఠ్యాంశాల కన్నా పాటలంటేనే పిల్లలకు ఆసక్తి ఎక్కువ. ఎక్కువసార్లు చదివినా పాఠాలను సరిగా గుర్తించుకోలేరు. కానీ, ఒక్కసారి విన్న పాటను సంవత్సరాల తరబడి గుర్తుంచుకుని పాడతారు. ఈ సహజ ఆసక్తిని గుర్తించి పాఠాలను పాటల రూపంలో బోధిస్తూ విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నారు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కానేటి రమణ. తరగతి గది బోధనకే పరిమితం కాకుండా పాఠ్యాంశాలతోపాటు విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే అనేక అంశాలను బోధిస్తూ, నేర్పిస్తూ ముందుకు సాగుతున్నారు.**





కాకినాడ జిల్లా తుని మండలం తేటగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు కానేటి రమణది కూడా అదే గ్రామం. పదో తరగతి వరకూ తెలుగు బోధించే ఆయన ఆ సబ్జెక్టుకు సంబంధించిన సూత్రాలు, సంధులు, సమాసాలు, పద్యాలు, గద్యాలు, కవులు, రచయితలు తదితర వివరాలను సులభంగా గుర్తుపెట్టుకునేలా పాటల రూపంలో బోధిస్తున్నారు. చిత్రలేఖనం, పాటలు, పద్యాలు పాడటం, నృత్యాలు చేయటం, కథలు చెప్పించటం, సూత్రాలు సులభ పద్ధతుల్లో తెలిసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. శారీరక, మానసిక ఉల్లాసానికి ఆటలు ఆడించటం, ఒత్తిడి నుంచి విముక్తి పొందటానికి యోగాసనాలు వేయించటం, పాఠశాల ఆవరణలోని ఔషధ మొక్కలతో ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో వివరించటం వంటి బోధనేతర బాధ్యతలూ నిర్వర్తిస్తున్నారు. అదనపు సమయం కేటాయించటం ద్వారా చదువుతో వెనుకబడిన వారిని కూడా ముందు వరుసలో నిలపొచ్చునని ఆచరణలో రుజువు చేస్తున్నారు.

**పిల్లలతో పలు కృత్యాలు**

రమణ విద్యార్థులతో అనేక కృత్యాలు నిర్వహిస్తున్నారు. కథా పూరణ, వాక్యపూరణ, సంఘటనలు క్రమంలో అమర్చడం, చిత్రాల సహాయంతో కథలు రాయించటం. పద నిర్మాణ క్రీడలు, పద పోరాటాలు, అంత్యాక్షరి, పద ఉచ్చారణ వంటివి అభ్యాసం చేయిస్తున్నారు. పద్య గేయపఠనం, సంభాషణా పాఠాలను చదివించటానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నాటకీకరణ క్రియల్లో పాత్రపోషణ, అభినయం, ఆలోచనలు, ప్రశ్నలకు సమాధానాలు, విషయ విశ్లేషణ, పాఠంలోని ముఖ్యాంశాలు చెప్పించటంలో మెలకువలు నేర్పుతున్నారు. విద్యార్థికి సామాజిక అవహగానతోపాటు పాటుగా ఆచరణాత్మక కృషికి అవకాశం కల్పిస్తున్నారు.



**యూట్యూబ్ ఛానల్ 'తెలుగు విందు'**

విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక అంశాలు ఎంత ముఖ్యమో భాషా కళలు కూడా అంతే ముఖ్యమని తాను రూపొందించిన 'తెలుగు విందు' యూట్యూబ్ ఛానల్ ద్వారా రమణ వివరిస్తున్నారు. పాఠశాలలో జరిగే సభలు, సమావేశాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలపై వీడియోలు తీయటం, పిల్లలతో న్యూస్ బులిటెన్లు తయారుచేయటం, కవితలు చెప్పించటం, తెలుగు నెలలు, తిథులు, రాశులు, నక్షత్రాలు, ఋతువులు వంటి వాటిని పాటగా రచించి పిల్లలకు నేర్పిస్తున్నారు. పాఠశాలకు సెలవు రోజుల్లో విద్యార్థులకు కూచిపూడిలో శిక్షణ ఇప్పిస్తున్నారు. ఇలా శిక్షణ పొందిన కొందరు విద్యార్థులు 'పాడుతా తీయగా' కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

**ప్రతిభా నైపుణ్యాల వృద్ధికి కృషి**



వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం, ఆత్మ విశ్వాసం పెంపొందింపజేస్తున్నా. పాఠశాలలో ప్రతి ఈవెంట్‌కు నాటికలు, నృత్యాలు, ఏకపాత్రాభినయాలు వంటివి చేయిస్తూ ప్రతిభను వెలికితీసే ప్రయత్నం చేస్తున్నాం. మనం రోజూ చూస్తున్న మొక్కలను చాలామంది పనికిరానివి అనుకుంటుంటారు. ప్రతి మొక్కా ఔషధ విలువలు కలిగివుందని తెలియజేయటానికి, పర్యావరణం పట్ల అవగాహన పెంచటానికి ప్రయత్నం చేస్తున్నాను. సామాజిక అంశాలపైనా, ప్రత్యేక దినాలపైనా సుమారు 100 పాటలు రాశాను. విద్యార్థుల చేతా రాయిస్తున్నా. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదువుతోపాటుగా కళలవైపు ప్రోత్సహించాలి. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, బైక్ రిపేరింగ్, సెల్ఫోన్ రిపేరింగ్, టైలరింగ్, మోటర్ రిపేరింగ్ వంటి కోర్సులు నేర్పించాలనే ప్రయత్నంలో ఉన్నా. దీనికి తల్లిదండ్రులు కూడా సహకరించాలి.

**- కానేటి రమణ**
**తెలుగు ఉపాధ్యాయులు, జెడ్పీ ఉన్నత పాఠశాల, తేటగుంట.**



**ఔషధ మొక్కలపై వీడియో**

పాఠశాల ఆవరణలో ఉన్న 50 ఔషధ మొక్కలు–వాటి ఉపయోగాల గురించి వీడియోను తయారు చేశారు. ప్రతి మొక్కలో ఉండే ఔషధ విలువలు వాటిని తీసుకోవటం ద్వారా శరీరానికి ఒనకూడే ఆరోగ్యం గురించి వివరించారు. తిప్పతీగ, నేల ఉసిరి, నేరేడు, రావి, జిల్లేడు, గోరింట, మర్రి, పల్లేరు, గరిక, పుట్టమన్ను, ఉమ్మెత్త, మునగ, కొండపిండి, అతిబల, దూసర తీగ, గడ్డి చామంతి, గలిజేరు తదితర ఔషధ మొక్కల గురించి వీడియాల ద్వారా వివరించారు. ఈ బహుముఖ కార్యక్రమాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీధర విశాలి, తోటి ఉపాధ్యాయులు కూడా సహకరిస్తున్నారు.

**- యడవల్లి శ్రీనివాసరావు**

# 19 మంది పాలస్తీనియన్ల ఉరి

- ఇజ్రాయిల్ ఘాతుకాన్ని వివరించిన బాధితులు
- మానవ హక్కుల సంఘాల ముందు సాక్ష్యం



మృతదేహాల వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

గాజా : గాజా నగరంలో డిసెంబరు మాసంలో 19మందిని ఇజ్రాయిల్ సైనికులు ఉరి తీశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మహిళలు, బాలికలు ఎంతమందిని వారి కుటుంబాల నుండి వేరు చేశారో లెక్కే లేదని చెప్పారు. వారిని విచక్షణారహితంగా కొట్టడం, దుస్తులు ఊడదీయడం వంటి అమానుష చర్యలకు పాల్పడేవారని తెలిపారు. ఇజ్రాయిల్ సైనికుల దారుణ చర్యలపై మానవ హక్కుల గ్రూపులు సాక్ష్యాలను సేకరిస్తున్నాయి. ఈ క్రమంలోనే డిసెంబరు 19న ఒక కుటుంబంలో సభ్యులు తాము ఎదుర్కొన్న అకృత్యాలను, దారుణాలను, చూసిన పలు సంఘటనలను గుర్తు చేసుకుంటూ కన్నీళు పెట్టుకున్నారు. ట్యాంకులు, బుల్డోజర్లతో భవనాన్ని చుట్టుముట్టారు, రోజుల తరబడి శతఘ్ని గుళ్ల, క్షిపణులతో దాడులు జరిగాయి. పరిస్థితి భరించరానిదిగా తయారైందని ఈ ఘర్షణల్లో భర్తను కోల్పోయిన ఉమ్ ఒడాయ్ సలేమ్ తెలిపారు. తమ ఇంటి తలుపులు బాది మరీ లోపలకు వచ్చి తన భర్తను పట్టుకుపోయారని, తామంతా సామాన్య పౌరులమేనని చెప్పినా వారు వినలేదన్నారు. తర్వాత తనని, తన కుమార్తెలను, ఇతర మహిళలను ఒక గదిలో బంధించి, కత్తులు, తుపాకులతో బెదిరిస్తూ బట్టలూడదీయించారని, అమానుషమైన, అవమానకరమైన మాటలతో తమను సోదా చేశారంటూ ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ భవనంలో వారు చంపిన 19మందిలో తన భర్త కూడా ఒకరని ఆమె చెప్పారు. మరణించిన పురుషుల శరీరాల్లో వీపులకు బుల్లెట్లు తగిలిన రంధ్రాలు వీడియో ఫుటేజీలో కనిపిస్తున్నాయి. లండన్ యూనివర్శిటీలో ఇంటర్నేషనల్ లా ప్రొఫెసర్ అయిన విలియం షాబాస్ మాట్లాడుతూ, ఈ ఫుటేజ్ అంతా అంతర్జాతీయ న్యాయ స్థానంలో సాక్ష్యాధారాలుగా ఉపయోగపడుతుందని చెప్పారు. 'వారంతా సామాన్య పౌరులని నిరూపించడం ఇక్కడ ముఖ్యం కాదని, పోరాట యోధులను చివరకు వారు తీవ్రవాదులైనా సరే మూకుమ్మడి ఉరి తీయడమంటే అది యుద్ధ నేరం కిందకు వస్తుందని చెప్పాలనుకుంటున్నానని ఆయన మీడియాతో వ్యాఖ్యానించారు. సాక్ష్యాధారాలన్నింటినీ పకడ్బందీగా అందజేయడంతో సహా ఈ కిరాతకాలకు పాల్పడిన వారి వివరాలను కోర్టుకు సమర్పించడం చాలా అవసరమని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎవరు ఆయుధాలు ప్రయోగించారు, ఎవరు ఆదేశాలు జారీ చేశారు వంటివన్నీ నిరూపించడమే అసలైన సవాలని అన్నారు.

# జూన్ రాకముందే అడ్మిషన్లు!

- పదోతరగతి పరీక్షలు కాకముందే ఇంటర్ అడ్మిషన్లు చేపడుతున్న కార్పొరేట్ కాలేజీలు
- సీట్లు అయిపోయాయని కృత్రిమ కొరత సృష్టి
- టెన్త్‌క్లాస్ విద్యార్థుల కోసం కాలేజీల వేట
- హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పేరుమోసిన కాలేజీల్లో అప్పుడే నిండిపోయిన సీట్లు



హైదరాబాద్: ఇంకా పదో తరగతి పరీక్షలు ప్రారంభమే కాలేదు..అప్పుడే టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు పలు కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్ల కోసం గాలం వేస్తున్నారు. అడ్మిషన్ల కోసం వేట కొనసాగిస్తున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి 18 నుంచి ప్రారంభం కావాల్సి ఉంది. పదో తరగతిలో పాసైన తర్వాత ఇంటర్మీడియట్ కోసం విద్యార్థులు ఏ కళాశాలలో చదివితే బాగుంటుందని వారి తల్లిదండ్రులు కాలేజీల గురించి ఆరా తీస్తారు. ఆ కళాశాలను సందర్శించి సదరు కళాశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, అనుభవం గల అధ్యాపకులు, ల్యాబ్‌లు, ఉత్తమ ఫలితాలు తదితర అంశాలను బేరీజు వేసుకొని అప్పుడు తమకు నచ్చిన కాలేజీలో జాయిన్ అవ్వడానికి ఆసక్తి చూపుతారు. అయితే 2024-25విద్యా సంవత్సరానికి ఇంటర్‌లో అడ్మిషన్లు తీసుకోవడానికి ఇంకా చాలా సమయమే ఉంది. పరీక్షలు జరగాలి, ఫలితాలు రావాలి..ఆ తర్వాత అడ్మిషన్ల ప్రక్రియ మే..జూన్‌లో మొదలవు తోంది. కానీ ఇప్పటి నుంచే కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు ఇంటర్ అడ్మిషన్లను చేపడుతున్నాయి. 2024-25 విద్యాసంవత్సరానికి అప్పుడే సీట్లు అయి పోయినట్లు కృత్రిక కొరతన సృష్టిస్తున్నారు. తమ కాలేజీలో సీట్లు పరిమితంగా ఉన్నాయని కనీసం అఫిలియేషన్ దరఖాస్తులకు కూడా ఇంటర్ బోర్డు ఆహ్వానించక ముందు నుండే పేరెంట్స్‌ని బురిడీ కొట్టి స్తూ ఇంటర్మీడియట్ అడ్మిషన్ల పేరు చెప్పి లక్షల్లో ఫీజు లు వసూలు చేస్తున్నారు. ఇప్పుడు అడ్మిషన్ తీసుకుంటే ఒక రేటు..తర్వాత తీసుకుంటే మరో రేటు అంటూ మాయమాటలు చెబుతూ దందా చేసుకుంటున్నాయి.

కొన్ని సీట్లను బ్లాక్ చేసి...వాటిని తీరా విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు చివరి క్షణంలో వచ్చిన వారికి తమకు అనుకూలమైన ఫీజులకు అమ్ముకుంటున్నారనే విమర్శలున్నాయి. పీఆర్‌వో వ్యవస్థలను పెట్టి పల్లెలకూ ఇప్పటి నుంచే పంపిస్తున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. హాస్టల్ ఉంటే ఒక రేటు...హాస్టల్ లేకుంటే మరో రేటును ఫిక్స్ చేస్తున్నారు. నీట్, జేఈఈ కోచింగ్ అంటూ అదనంగా నొక్కుతున్నారు. సుమారుగా రూ.2 లక్షల నుంచి 5 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్లు అయిపోకముందే మొత్తం నిండిపోయినట్లు కృత్రిమ డిమాండ్‌ను సృష్టిస్తున్నారు. వీరి మాయలో పడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తర్వాతైతే తమ పిల్లలకు సీటు దొరుకుతుందోలేదోనన్న ఆందోళనతో రూ.లక్షలు పోసి ముందస్తుగా అడ్మిషన్లు తీసుకుంటున్నారు.

అసలు పదవ తరగతి పూర్తికాకుండానే ఇంటర్ అడ్మిషన్లు ఎలా చేపడుతారని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న కళాశాలల్లో సీట్లు ఎప్పుడో నిండిపోయాయి. ఒకవేళ ఇప్పుడు కావాలంటే పైరవీలు ఉంటేగానీ దొరకడం కష్టమైపోయింది. నిబంధనలకు విరుద్ధమని తెలిసినా కూడా ఆయా కార్పొరేట్ కళాశాల యాజమాన్యాలు డబ్బు యావలో అడ్మిషన్ల ప్రక్రియకు ముందే అడ్మిషన్లను చేపడుతున్నారు. నిబంధనల ప్రకారం పదో తరగతి ఫలితాల తర్వాత ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రతిఏటా బోర్డు నుండి అనుబంధ గుర్తింపు పొందిన తర్వాత ఇంటర్ బోర్డు ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేస్తోంది.

బోర్డు నుంచి కళాశాలకు గుర్తింపు ఉందా? లేదా? అని చెక్ చేసుకొని అడ్మిషన్లు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అవేమీ చూసుకోకుండానే కార్పొరేట్ మాయలోపడి విద్యార్థుల తల్లిదండ్రులు నాలుగైదు నెలల ముందే అడ్మిషన్లు తీసుకుంటున్నారు. అయితే ఇదంతా సంబంధిత విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. అడ్మిషన్ నోటిఫికేషన్ జారీ చేయకముందే కృత్రిమ డిమాండ్ సృష్టించి సీట్లు అమ్ముకుంటున్న కార్పొరేట్ కళాశాలలను కట్టడి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

## "గుంటూరు కారం" ఓటీటీ రిలీజ్ అంచనా డేట్..

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శకుడు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కించిన అవైటెడ్ చిత్రం "గుంటూరు కారం" కోసం అందరికీ తెలిసిందే. మరి ఎన్నో అంచనాలు నడుమ వచ్చిన ఈ చిత్రం టాక్ ఏమంత గొప్పగా అందుకోకపోయినప్పటికీ వసూళ్ళ విషయంలో మాత్రం స్ట్రాంగ్ గా నిలబడింది. ఇక ఈ చిత్రం థియేటర్స్ లో ప్రస్తుతానికి బాగానే రన్ అవుతుండగా అప్పుడే ఓటీటీ రిలీజ్ డేట్ కి సంబంధించి బజ్ వినిపిస్తోంది. దీని ప్రకారం ఈ సినిమా కూడా ఓటీటీ లో నెల రోజుల్లోపే వచ్చేస్తుంది అని టాక్. మరి ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకోగా అందులో ఈ ఫిబ్రవరి 9 నుంచి సినిమా అందుబాటులో ఉండే అవకాశం ఉందని ఓ అంచనా డేట్ వినిపిస్తోంది మరి దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించాడు అలాగే హారికా హాసిని ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

### భిన్న కాన్సెప్ట్‌తో
## సరిపోదా శనివారం


నాని

నాని, వివేక్ ఆత్రేయ రెండోసారి కలిసి పని చేస్తున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న 'సరిపోదా శనివారం'లో నాని కంప్లీట్ యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో అలరించనున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తున్నారు.
ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ థియేట్రికల్ రైట్స్‌ను ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఎస్‌వీసీ సొంతం చేసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాలలో చాలా గ్రాండ్‌గా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది.
ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో ఎస్ జే సూర్య కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న చిత్రీకరణలో ఆయన జాయిన్ అయ్యారు. ఈ చిత్రంలో ఆయన పాత్ర డైనమిక్‌గా ఉంటుందని చిత్ర బృందం తెలిపింది. ఇప్పటికే విడుదలైన 'సరిపోదా శనివారం' అన్‌చెయిన్డ్ వీడియోకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇందులో నాని రగ్గడ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించనున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తోంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ పాన్ ఇండియాలో చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ: మురళీ జి, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, ఫైట్స్: రామ్-లక్ష్మణ్.

# మరియా నాలో మార్పు తెచ్చింది



కత్రినా కైఫ్ హీరోయిన్ [illegible] అలరించిన సినిమా మేరీక్రిస్మస్. ఇటీవలె రిలీజైన ఈ మూవీ యావరేజ్ టాక్ సంపాదించుకుంది. ఈ సినిమాలో మరియా అనే పాత్రలో కత్రినా కైఫ్ నటించింది. కాగా తొలిసారి మేరీక్రిస్మస్ లో తన పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది కత్రినా. ఈ పాత్ర తన జీవితంలో మార్పు తెచ్చిందని తెలిపింది. "సమర్ధంగా నటించి నన్ను నేను కొత్తగా నిరూపించుకోవడానికి ఈ పాత్ర దోహద పడింది. ఇలాంటి పాత్రలు చాలా అరుదుగా వస్తుంటాయి. వ్యక్తిగత జీవితంలోనూ ఈ పాత్ర నాలో చాలా రకాల మార్పులు తీసుకొచ్చింది. అవి ఏంటి అనేవి ఇప్పుడే చెప్పలేను". అని చెప్పుకొచ్చింది. ఇటీవలే సల్మాన్ ఖాన్ హీరోగా వచ్చిన టైగర్ 3 మూవీ లో కత్రినా నటించింది. భారీ విజయాన్ని అందుకున్న ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది.



## ఎన్టీఆర్ సినిమాలో జ్యోతి రాయ్

**టాకీస్:** గుప్పెడంత మనసు సీరియల్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి జ్యోతి రాయ్. బుల్లి తెరపై సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. ఓ వెబ్ సిరీస్ లోనూ ఈ అమ్మడు నటిస్తోంది. అయితే ఓటీటీ నుంచి వెండి తెరపై తన ముద్ర వేసేందుకు జ్యోతి రాయ్ రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. కన్నడ మీడియా లో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించబోతున్న సినిమా లో ఈమెకు చాన్స్ దక్కిందనే వార్తలు వస్తున్నాయి. ఓ కన్నడ మీడియా సంస్థ ప్రచురించిన కథనాన్ని.. సోషల్ మీడియా ద్వారా జ్యోతి రాయ్ షేర్ చేయడంతో నిజంగానే ఎన్టీఆర్ సినిమాలో ఈమె నటించబోతుందని చాలా మంది అనుకుంటున్నారు. సీరియల్ ద్వారా మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న జ్యోతి రాయ్.. సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తోంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989